అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 23-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 324 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

బెజ్జీ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్


10 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో ఘటన



నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా బందర్‌పదర్, కుర్రాజ్‌గూడ ప్రాంతాల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ముగ్గురు మహిళలు ఉన్నారు. కాగా, వీరిలో ఆరుగురు మావోయిస్టులను పోలీస్ అధికారులు ...13లో



అదానీ లంచాలపై నాన్చుడే!

ఈడీ, సీబీఐ మౌనం..సెబి రహస్య పరిశీలన

రెండు వారాల తర్వాత అధికారిక దర్యాప్తు అంటూ కేంద్రం నీళ్లు చల్లే యత్నం

ముంబయి : గౌతం అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రభుత్వ విచారణ సంస్థలు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ), బీఎస్ఈలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు, బీజేపీయేతర ప్రభుత్వాల్లోని వ్యక్తులపై రూ.100 కోట్ల మోసం ఆరోపణలు వస్తేనే అడ్డగోలు విచారణలు చేపట్టే ఈ ఏజెన్సీలు అదానీ వేల కోట్ల లంచాలు ఇచ్చారని స్పష్టమవుతోన్న నిశ్శబ్దంగా ఉండటం గమనార్హం. ప్రధానీ మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన అదానీకి తాజా మోసంపైనా ఆయా సంస్థలు రక్షణ కల్పిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెబీ కూడా..

అదానీ గ్రూపు లంచాల వ్యవహారంపై సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఎప్పటిలాగే నాన్చుడు ధోరణిని అవలంభించే పనిలో ఉందని తెలుస్తోంది. అదానీ ఆర్థిక మోసాలు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకోవడం, మనీలాండరింగ్, లాబీయింగ్‌లకు ...3లో

సాగర్ అదానీయే కీలకం

రూ. వేల కోట్ల ముడుపుల యవ్వారం

ఆయన మొబైల్ ఫోన్లోనే 3లో..

న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ వెల్లడి



స్పీకర్‌దే తుది నిర్ణయం

సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన డివిజన్ బెంచ్



ఎమ్మెల్యేల అనర్హత కేసులో హైకోర్టు తీర్పు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తగిన నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ తన విధులను నిర్వహించాలని పేర్కొంటూ కీలక తీర్పును వెలువరించింది. రాజ్యాంగం లోని పదో షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మెన్‌గా స్పీకర్‌కు లభించిన అధికార విధులను తగిన సమయంలోగా పూర్తి చేయాలని కోరింది. ఐదేళ్ల శాసనసభ్యుల పదవీ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్లపై విచారణ పూర్తి చేయాలని చెప్పింది. రాజ్యాంగ నిర్దేశాలను పరిగణనలోకి తీసుకుని అనర్హత పిటిషన్లపై తగిన సమయంలో విధిగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఐదేండ్ల అసెంబ్లీ గడువును కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టేందుకు షెడ్యూల్‌ను నాలుగు వారాల్లోగా ఖరారు చేయాలంటూ సెప్టెంబర్ 9న హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ద్విసభ్య ధర్మాసనం కొట్టేసింది. స్పీకర్ ముందు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా కోర్టులు జోక్యం చేసుకోబోవని తేల్చి చెప్పింది. రాజ్యాంగపరంగా స్పీకర్‌ది అత్యున్నత స్థాయి పదవనీ, ఆ పదవిలో విధులు నిర్వహించే వారికి కోర్టులు ఉత్తర్వులు జారీ చేయబోవని స్పష్టం చేసింది. రాజ్యాంగ బద్ధంగా స్పీకర్ రూల్ ఆఫ్ లా మేరకే విధులు నిర్వహిస్తారనీ, అయితే, పిటిషన్లపై విచారణ పూర్తి చేసే బాధ్యత ఆయనదేనని వెల్లడించింది. స్పీకర్ ముందున్న ఆ పిటిషన్ల విషయంలో కోర్టులు జోక్యం చేసుకునేందుకు రాజ్యాంగం వీలుకల్పించలేదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు వేర్వేరు కేసుల్లో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం కూడా స్పీకర్‌కు కోర్టులు ఆదేశాల జారీకి ఆస్కారమే లేదని వెల్లడించింది. ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరఫున గెలిచి, కొద్ది రోజులకే కాంగ్రెస్‌లో చేరడాన్ని సవాలు చేస్తూ వేర్వేరుగా దాఖలైన పిటిషన్లపై శుక్రవారం హైకోర్టు 78 పేజీల తీర్పును వెలువరించింది. కడియం, తెల్లంలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఖైరతాబాద్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్లు దాఖలు వేశారు. దానంను అనర్హుడిగా ప్రకటించాలనే పిటిషన్‌ను స్పీకర్‌కు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే ...13లో

మూడు నెలల్లో తేల్చాలి 6లో..

బీఆర్ఎస్, బీజేపీ తరఫు న్యాయవాదులు

న్యాయ సమీక్షకు వీల్లేదు :ప్రభుత్వం

స్పీకర్ తన ముందున్న పిటిషన్లపై నిర్ణయం వెలువరించిన తర్వాత కోర్టులు న్యాయ సమీక్ష జరపొచ్చు. కానీ, స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోక ముందు కోర్టులు ఆయనపై ఒత్తిడి తేలేవు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజ్యాంగ అధిపతి అయిన స్పీకర్ విధుల్లో కోర్టుల జోక్యం అతి స్వల్పం. అడ్మినిస్ట్రేటివ్, లెజిస్లేటివ్, ట్రిబ్యునల్ చైర్మెన్‌గా.. స్పీకర్ పలు కీలక విధులు నిర్వహిస్తారు. స్పీకర్ ముందున్న అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం, స్వేచ్ఛ ఆయనకు ఉంటుంది. స్పీకర్ నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని గతంలో ఎర్రబెల్లి దయాకర్ రావు దాఖలు చేసిన పిటిషన్‌లో ఇదే హైకోర్టు స్పష్టం చేసింది. ఆయనకు ఆదేశాలు జారీ చేసే అధికార పరిధి కోర్టులకు లేదు. స్పీకర్‌కు కనీస గడువు ఇవ్వకుండానే న్యాయ సమీక్ష కోరడం చెల్లదు. తన వద్దకు వచ్చిన ఫిర్యాదులపై నిర్ణయం తీసుకునే 'స్వేచ్ఛ రాజ్యాంగం స్పీకర్‌కు ఇచ్చింది' అని ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి తరఫున రవీంద్ర శ్రీవాస్తవ, ఫిరాయింపు ఎమ్మెల్యేల తరఫున న్యాయ వాదులు శ్రీరఘురాం, మయూర్‌రెడ్డి, జంద్యాల రవిశంకర్ వాదించారు.



డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని డిసెంబర్ 9న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. శుక్రవారం విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన పనులను సీఎం పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కూలీలను పలకరించారు. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ జే.ఏ ఏరియల్ మూర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఫార్మారంగంలో రూ.5,260 కోట్ల పెట్టుబడులు

ఆరు కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం

12,490 మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయంటూ అంచనా

వివరాలు 13లో

లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి, అగ్రికల్చర్ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి అందజేత

వివరాలు 13లో

ఫైళ్ల పంచాయితీ

నేరుగా సీఎస్‌కు పంపడంపై సుల్తానియా నిలదీత



పలువురు ఐఏఎస్‌లతో భేటీ

సీఎంవో దృష్టికి తీసుకెళ్లిన

మరో సీనియర్ ఆఫీసర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఫైళ్ల పంచాయితీ పలువురు ఐఏఎస్‌ల మధ్య భిన్నాభిప్రాయాలకు చోటుకల్పించింది. ప్రోటోకాల్‌ను పాటించకుండా ఫైళ్లు దాటించేయడమే ఇందుకు కారణమైంది. శుక్రవారం సచివాలయం వేదికగా ఇది చోటుచేసుకుంది. దీంతో పలువురు సీనియర్ ఐఏఎస్‌లు సచివాలయం నుంచి బయటకు వెళ్లి, వారి అసోసియేషన్ కార్యాలయంలో ఫైళ్ల సర్క్యులేషన్ గురించి చర్చించుకున్నట్టు సమాచారం. ప్రభుత్వంలో ఆర్థిక శాఖ కీలకం. అనేక లావాదేవీలకు సంబంధించి వ్యవహారాలను ఈ శాఖ పర్యవేక్షిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సర్కారుకు వెన్నెముక లాంటిది. అప్పులు తేవడం, వడ్డీలు చెల్లించడం, ప్రాజెక్టులు, పథకాలకు నిధులు సమకూర్చడం, పెండింగ్ బిల్లులు మంజూరు చేయడం తదితర అనేక పనులు ఆర్థిక శాఖలో జరుగుతుంటాయి. ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఉన్నతాధికారులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఓ కన్నేసి ఉంచుతారు. ప్రతిరోజూ సమీక్షిస్తారు. ఇలాంటి కీలకమైన శాఖలో ఫైళ్లు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిని వదిలేసి నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వెళ్లడాన్ని తప్పుబడుతున్నారు. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అనారోగ్యంతో ఉన్నారు. దీంతో ముఖ్యకార్యదర్శిగా ఉన్న సందీప్‌కుమార్ సుల్తానియా ఆర్థికశాఖ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆర్థిక శాఖపై సహజంగానే అనేక ఒత్తిళ్లు ఉంటాయి. ఈనేపథ్యంలో కొన్ని ఫైళ్లను ముఖ్యకార్యదర్శిని కాదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి దగ్గరకు నేరుగా పంపడంతో సుల్తానీయా కినుక వహించారు. ఈ విషయంలో తోటి ఐఏఎస్‌లతో సంప్రదింపులు చేశారు. చివరకు సన్నిహితులైన పలువురు ఐఏఎస్‌లతో భేటి అయ్యారు. ఐఏఎస్ ఆఫీసర్ల అసోసియేషన్ కార్యాలయంలో సుల్తానీయా ఆయా అంశాలపై చర్చించినట్టు తెలిసింది. ఇది తెలిసిన మరో సీనియర్ ఐఏఎస్ ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకుపోయినట్టు సమాచారం. దీంతో ఐఏఎస్‌ల మధ్య రగడ బయటకు పొక్కింది. అయితే ఇది టీ కప్పులో తుఫాన్‌లాంటిదేననీ, ఇప్పటికే సుఖాంతమైందనే ప్రచారం జరుగుతోంది.



ఇస్తామన్న కొలువులు 2 లక్షలు

ఇచ్చింది 53,310

అమలుకు నోచుకోని జాబ్ క్యాలెండర్

ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వుల తర్వాతే కొత్త నోటిఫికేషన్లు

విడుదల కాని గ్రూప్-1 నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం.'అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. గతేడాది డిసెంబర్ ఏడున రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఏడాది పాలన సందర్భంగా ఈనెల 14 నుంచి వచ్చేనెల తొమ్మిదో తేదీ వరకు ప్రజా విజయోత్సవాల పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇస్తామన్న కొలువులు రెండు లక్షలు... ఏడాది పాలనలో ఇచ్చిన ఉద్యోగాలు కేవలం ...6లో

జియోకు టారిఫ్‌ల సెగ

మరో 79 లక్షల మంది ఖాతాదారులు గుడ్‌బై

- ఎయిర్‌టెల్, వీఐలకూ తప్పని పోటు
- బీఎస్ఎన్ఎల్‌లో చేరిన 8.5 లక్షల మంది





హైదరాబాద్ : దిగ్గజ ప్రయివేటు టెల్కో రిలయన్స్ జియో టారిఫ్‌ల పెంపునకు ఖాతాదారులు రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నారు. అదే బాటలో భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా (వీఐ)లను లక్షలాది మంది వినియోగదారులు వీడారు. మరోవైపు ప్రభుత్వ రంగంలోని బీఎస్ఎన్ఎల్‌కు వలస కొనసాగుతోంది. వరుసగా మూడో మాసంలోనూ ప్రయివేటు టెల్కోలు తమ ఖాతాదారుల బేస్‌ను కోల్పోయాయి. ఆ సంస్థలకు సెప్టెంబర్‌లో దాదాపు కోటి మంది ఖాతాదారులు గుడ్‌బై చెప్పారు. ట్రాయ్ గణంకాల ప్రకారం.. గడిచిన సెప్టెంబర్‌లో రిలయన్స్ జియోను 79.69 లక్షల మొబైల్ ఖాతాదారులు వీడారు. భారతీ ఎయిర్‌టెల్‌ను 14.34 లక్షల మంది, విఐని 15.53 లక్షల మంది వద్దనుకున్నారు. మరోవైపు బిఎస్ఎన్ఎల్ మాత్రం కొత్తగా 8.49 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. దీంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్య 9.18 కోట్లకు చేరింది. జియో ఖాతాదారుల సంఖ్య 46.37 కోట్లుగా, భారతీ ఎయిర్‌టెల్ 38.34 కోట్లు, విఐ 21.24 కోట్ల చొప్పున వినియోగదారులను కలిగి ఉన్నాయి.

ఈ ఏడాది జులైలో రిలయన్స్ జియో తొలుత భారీగా టారిఫ్‌లను పెంచడం.. ఆ బాటలోనే భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 27 శాతం వరకు టారిఫ్‌లను పెంచేశాయి. దీంతో వినియోగదారులపై ఆర్థిక భారం నెలకొంది. చౌక ధరల్లో ప్లాన్లను అందిస్తున్న బిఎస్ఎన్ఎల్‌కు వలసలు పెరుగుతున్నాయి. ఇంతక్రితం జులై, ఆగస్టు నెలల్లోనూ బీఎస్ఎన్ఎల్‌లో కొత్తగా 55 లక్షల మంది పైగా చేరారు. ఇదే సమయంలో ప్రయివేటు టెల్కోలు ఏకంగా 1.21 కోట్ల ఖాతాదారులను పొగొట్టుకున్నాయి. బీఎస్ఎన్ఎల్‌కు ప్రయివేటు టెల్కోల ఖాతాదారుల వలస మరింత కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో 16 బిల్లులు



అందులో సహకార యూనివర్సిటీతో సహా ఐదు కొత్తవి

వక్ఫ్‌బిల్లు కూడా..

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఐదు కొత్త బిల్లులతో సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు కేంద్రం వక్ఫ్ బిల్లుతో సహా 16 బిల్లులకు జాబితాను సిద్ధం చేసింది. ఈ సమావేశాల్లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) తన నివేదికను సమర్పించిన తరువాత, ఉభయ సభల పరిశీలన, ఆమోదం కోసం వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుకూ జాబితా చేసింది. ఐదు కొత్త బిల్లులతో పాటు సహకార యూనివర్సిటీ ఏర్పాటుకూ బిల్లును ప్రవేశపెట్టనుంది. అయితే గత వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన తరువాత జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపిన వక్ఫ్(సవరణ) బిల్లుపైనే అందరి దృష్టి ఉండనుంది. శీతాకాల సమావేశాల మొదటి వారం చివరి రోజున ప్యానెల్ తన నివేదికను సమర్పించడం తప్పనిసరి. వక్ఫ్ బిల్లును పరిశీలిస్తున్న జేపీసీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే కోరడంతో ప్రస్తుత సెషన్‌లో గందరగోళం నెలకొనే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ బిల్లులో ప్రతిపాదించిన అనేక సవరణలను ప్రతిపక్షాలు, ముస్లిం సంస్థలు వ్యతిరేకించాయి. ఈ శీతాకాల సమావేశాల్లో 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' బిల్లును ప్రవేశపెడతారని ఊహాగానాలు ఎక్కువగా వినిపించినా ఆ జాబితాలో చోటు దక్కలేదు. 11 పెండింగ్ బిల్లులతో సహా మొత్తం 16 బిల్లులు ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభ సెక్రటేరియట్‌లకు సమర్పించిన జాబితాలో భాగంగా ఉన్నాయి. మొత్తం మూడు బిల్లులు రాజ్యసభలోనూ, ఎనిమిది బిల్లులు లోక్‌సభలో పెండింగ్ ఉన్నాయి. వీటితో పాటు ఐదు కొత్త ...13లో

అదానీని అరెస్టు చేయాలి



జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి

బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాల్సిందే :

మహేష్ కుమార్ గౌడ్ 13లో..

అదానీతో అన్ని ఒప్పందాలనూ రద్దు చేయాలి



స్కిల్ యూనివర్సిటీకి ఆయన ఇచ్చిన రూ.100 కోట్లను తిరిగి ఇచ్చేయాలి :

కేటీఆర్ డిమాండ్ 13లో..

నేడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..ఫలితాలపై ఉత్కంఠ



న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. శనివారం ఉదయం 8 గంటలకు రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుకానుంది. వీటితోపాటు దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లోని 46 అసెంబ్లీ స్థానాలకు, నాందేడ్, వాయనాడ్ ...6లో

కుటుంబ సర్వే @ కోటి



ఏడు జిల్లాల్లో నూటికి నూరు శాతం పూర్తి

16 రోజుల్లోనే లక్ష్యానికి చేరువలో

సర్వే విధుల్లో లక్ష మందికి పైగా ఉద్యోగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర సర్వే శుక్రవారం నాటికి కోటి కుటుంబాల మైలురాయిని దాటింది. 16 రోజుల్లో 90 శాతానికి పైగా కుటుంబాల లెక్కలను సర్కార్ తేల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలకు గాను శుక్రవారం నాటికి ఎనిమిది జిల్లాల్లో సర్వే దాదాపు పూర్తయింది. ములుగు, జనగాం జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా నల్లగొండ, మెదక్‌లలో 99.9, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99 శాతం సర్వే పూర్తయింది. కామారెడ్డిలో 98.5, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే జరిగింది. జోగుళాంబ గద్వాల్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, ఖమ్మం, నారాయణపేట, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, సూర్యాపేట, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, నిర్మల్, వరంగల్, సిద్దిపేట జిల్లాల్లో 90 శాతం సర్వే పూర్తయింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో 80 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 75.1 శాతం సర్వే పూర్తయింది. వేరే ప్రాంతాల్లో నివాసముంటున్న వారు, ఇండ్లకు తాళాలున్నవి మినహాయిస్తే ...13లో

కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యం

- అన్ని శాఖల సమాచారంతో నిపుణుల కమిటీ: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- గ్రేటర్ పరిధిలోని చెరువులు, నాలాల పునరుద్ధరణ, ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై సమావేశం
- హాజరైన విశ్రాంత ఇంజినీరింగ్ అధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు, పలువురు పర్యావరణవేత్తలు, ప్రొఫెసర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

"ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలన్నీ కూల్చివేసి చెరువులు పరిరక్షించడం హైడ్రా ఉద్దేశం కాదు.. చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యం" అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. రాజధానిలోని జలవనరుల పరిరక్షణ కోసం 'నగర చెరువులు, నాలాల పునరుద్ధరణ, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), సరిహద్దులు నిర్ధారణ' అనే అంశంపై హైడ్రా కమిషనర్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ బుద్ధభవన్‌లోని తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. విశ్రాంత ఇంజినీరింగ్ అధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు, పలువురు పర్యావరణ వేత్తలు, ప్రొఫెసర్లు హాజరయ్యారు. చెరువుల ఏర్పాటు, పట్టా, శిఖం భూములు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువుల విస్తీర్ణం, హెచ్‌ఎండీఏల మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లపై చర్చించారు. నగర పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ.. 'హైడ్రా బృందం ఇటీవల కర్నాటకలో పర్యటించి వచ్చిందని, కర్నాటక ట్యాంక్ కన్జర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో భేటీ అయిందని వివరించారు. ఇక్కడ అమలులో ఉన్న విధానాలను చూసి ఆశ్చర్యపోయామని, అక్కడ చెరువుల్లో పట్టా భూమి అంటూ ఉండదని తెలిపారు. మీ దగ్గర చెరువుల్లో ప్రయివేటు భూమి ఎందుకు ఉంది? అని అక్కడి అధికారులు ప్రశ్నించారన్నారు. ఎఫ్‌టీఎల్‌కు బదులుగా అక్కడ వాళ్లు మ్యాగ్జిమం వాటర్ లెవల్ (ఎండబ్ల్యూఎల్) పరిగణలోకి తీసుకుంటారన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులను కాపాడటానికే హైడ్రా పని చేస్తుందని, కొత్తగా వచ్చే నిర్మాణాలపై మాత్రమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అమీన్‌పూర్ పెద్దచెరువుతో పాటు మరికొన్నింటి విషయంలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల శాస్త్రీయ నిర్ధారణ కష్టసాధ్యంగా మారిందన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణలోకి తీసుకుంటున్నామని, ఎవరి లెక్కలు వారివి కాకుండా అన్ని శాఖల సమాచారంతో నిపుణుల కమిటీని వేసి చెరువుల హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పట్టించుకోకుండా, సర్వే నెంబర్లను మార్చేసి నిర్మించిన కట్టడాలనే కూల్చేశామన్నారు.

అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ఎఫ్‌టీఎల్ నిర్ధారించాక చెరువుల్లో ఏదైనా అక్రమ నిర్మాణం చేపడితే తమకు అలర్ట్ వస్తుందన్నారు. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా స్థానికుల నిఘా పెడుతున్నామని, ఇకపై ఆక్రమణలు జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలూ చేయకూడదని, బతుకమ్మ కుంటలో ప్రస్తుతం మిగిలిన ల్యాండ్‌లోనే చెరువును డెవలప్ చేస్తున్నామని, అయితే కొందరు కోర్టుకు వెళ్లి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారని అన్నారు. కోర్టులో కౌంటర్ వేసి, ఆర్డర్ వెకేట్ చేయించి త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్తలు, రిటైర్డ్ ఇంజినీర్లు మాట్లాడారు.



చెరువు అనేది సామాజిక ఆస్తి : నర్సింహారెడ్డి, పర్యావరణవేత్త

ఇప్పటికీ అనేక మంది చెరువు అనేది ప్రభుత్వ ఆస్తి అంటారు.. వాస్తవానికి అది సామాజిక ఆస్తి. నగరాల్లో అర్బనైజేషన్ వల్లే చెరువులు దెబ్బతినడం మొదలైంది. రోడ్డు, రైల్వే ట్రాక్ వంటివి నిర్మించడం కోసం తొలుత చెరువును పూడుస్తారు. వీటి వల్ల నీటి ప్రవాహం దిశ దెబ్బతింటుంది. ఆపై చెరువును అటు ప్రభుత్వంతో పాటు ఇటు ప్రయివేటు వాళ్లూ ఆక్రమించుకుంటారు. ప్రస్తుత తరుణంలో అర్బన్ హైడ్రాలజీ రీస్టోరేషన్ అనే అంశానికి ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకోవాలి. మాస్టర్ ప్లాన్లలో ఎక్కడా వాటర్ జోన్ల ప్రస్తావన లేదు. ఆయా విభాగాలు క్షేత్రస్థాయి వాస్తవాలు, పరిశీలన ఆధారంగా కాకుండా ఉపగ్రహ ఛాయాచిత్రాల ఆధారంగా మ్యాపు తయారు చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. చెరువుల కింద అసలు రెవెన్యూ సర్వే నెంబర్లు ఎలా వచ్చాయి? చెరువుల్లో డ్రైనేజీలు కలవకుండా చేయడంతో పాటు ఫార్మా కాలుష్యాన్ని తగ్గిస్తే వాటికి పునరుజ్జీవం కల్పించొచ్చు.

చెరువు ఎఫ్‌టీఎల్ తగ్గితే పక్షులు కనుమరుగే..: బీవీ సుబ్బారావు, పర్యావరణవేత్త

నగరాల్లో చిన్న తరహా నీటి పారుదల వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రస్తుతం ఇబ్బందులు వస్తున్నాయి. ఏదైనా ఒక చెరువు ఎఫ్‌టీఎల్ తగ్గిపోతే.. దాదాపు 250 పక్షులు కనుమరుగు అవుతాయి. చెరువు గర్భం అనేది భూగర్భ నీటి మట్టం పెంచడానికి ఉద్దేశించింది. ప్రస్తుతం అక్కడ నీటిని కూడా వాడేస్తున్నారు. పట్టణాలు, నగరాల్లో ఇరిగేషన్ ఇంజినీర్లకు ప్రభుత్వం అర్బన్ హైడ్రాలజీ గురించి నేర్చుకుని, అమలు చేసే అవకాశం ఇవ్వట్లేదు.

నాలాలూ కీలకం : పీజీ శాస్త్రి, ఎన్ఐటీ మాజీ డైరెక్టర్

ముంపు సమస్య పోవాలంటే నగరంలో నాలా నెట్‌వర్క్ చాలా కీలకం. కొన్ని సందర్భాల్లో వర్షం నీటిని ఇక్కడి డ్రయినేజీలే కాదు మూసీ కూడా తట్టుకోలేకపోతోంది. చెరువులు అనేది నీటి నిల్వకు సంబంధించిన అంశం. మునకను నిరోధించాలంటే పటిష్టమైన నాలాలు ఉండాలి. ప్రస్తుతం ఇవన్నీ ఆక్రమణలు, నిర్మాణాలతో నిండిపోయాయి. ఇవి పక్కాగా ఉంటే చెరువులు నిండటమే కాదు కాలనీలు మునిగిపోవడం అనే సమస్య కూడా తీరుతుంది. గ్రామాల్లో వర్షం నీటిలో అత్యధికం భూమిలోకి ఇంకిపోతుంది. నగరంలో మాత్రం 95 శాతం ప్రవహిస్తూ బయటకు వెళ్లాల్సిందే. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గృహ, మానవ వ్యర్థాలకు, వర్షపు నీటికి వేర్వేరు డ్రయినేజీ వ్యవస్థలు ఉండాలి.

రెండు సెంటీమీటర్ల వర్షాన్నే తట్టుకోగలవు : కిషన్, ఎస్ఎన్‌డీపీ మాజీ చీఫ్ ఇంజినీర్

అందుబాటులో ఉన్న డ్రయినేజీ వ్యవస్థ గంటకు 2 సెంటీమీటర్ల వర్షపాతాన్ని మాత్రమే తట్టుకోగలదు. వీటిని పూర్తి స్థాయిలో విస్తరించాలంటే రూ.లక్ష కోట్ల ఖర్చుతోపాటు పరిహారానికీ కేటాయించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టులో భాగంగా సమాంతర డ్రెయిన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. అంటే ఒకే డ్రయినేజీ అభివృద్ధి చేయడానికి బదులు ప్రత్యామ్నాయంగా తక్కువ సైజులో నాలుగైదు ఏర్పాటు చేయడం. ఇప్పటికే అనేక చోట్ల ఇది పూర్తయింది.



కార్మికులకు మోడీ సర్కార్ ద్రోహం

- లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- ఎస్‌పీఈ చట్టాన్ని పరిరక్షించాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్
- మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ ర్యాలీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కార్మికులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేస్తోందని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ విమర్శించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎస్‌పీఈ చట్టాన్ని పరిరక్షించాలని, చట్టబద్ధమైన పని నియమాలను ఫ్రేమ్ చేయాలని, ఉద్యోగాలు, హక్కులను పరిరక్షించాలని తదితర డిమాండ్ల సాధనకు శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ సమాఖ్య (ఎఫ్ఎంఆర్ఏఐ) భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్‌లో పని చేసే అందరినీ వర్క్‌మెన్లుగా నిర్ణయించాలని కోరారు. పని సమయాల్లో నిబంధనలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్‌ను పరిరక్షించాలని, మెడికల్, సేల్స్ రిప్రజెంటేటీవ్‌ల ఉద్యోగాలను నియంత్రించాలని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల నిర్ణయాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికులు, కార్మిక సమస్యలంటే మోడీ సర్కార్‌కు పట్టవని, కార్పొరేట్లకు ఊడిగం చేయడమే ఆయన నిరంతర పనిగా మారిపోయిందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, భద్రతకు సంబంధించిన చట్టాలను రద్దు చేసి, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కార్ కార్మికులను మాత్రమే కాకుండా రైతులు, పేదలు, వ్యవసాయ కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలపై దాడికి పూనుకుందని దుయ్యబట్టారు. ఈ కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



ప్రభుత్వాల్లో జవాబుదారీతనం పెంచేందుకే ఆడిట్ విధానం

- దానికి ఆద్యుడు కౌటిల్యుడు : ఆడిట్ వీక్ ముగింపు కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల్లో జవాబుదారీతనం పెంచేందుకే ఆడిట్ విధానాన్ని ప్రవేశపెట్టారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ఈ విధాన ప్రతిపాదనను 4వ శతాబ్దంలో అర్థశాస్త్ర పితామహుడు కౌటిల్యుడే స్వయంగా చేశారని వివరించారు. అక్కౌంటెంట్ జనరల్ (ఏజీ) హైదరాబాద్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆడిట్ వీక్-2024 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్థశాస్త్రం కాలగమనంలో మార్పులకు గురైనా, పునాది మాత్రం కౌటిల్యుని మార్గనిర్దేశనంలోనే ఏర్పడిందన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) చేస్తున్న ఆడిట్ లెక్కలు ప్రజల్లో ఆలోచనలు పెంచుతున్నాయనీ, ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై పాలకులను ప్రశ్నించే గళాలుగా మార్పు చెందుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ లెక్కల్లో తప్పనిసరిగా క్రాస్ చెకింగ్ ఉండాల్సిందేననీ, దీనివల్ల జవాబుదారీతనం పెరిగి, ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అకౌంటింగ్, పాలనా విధానాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్ స్వాగతోపన్యాసం చేశారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో కాగ్ సమర్థవంతమైన ఆడిట్‌ను నిర్వహిస్తున్నదని తెలిపారు. అంతకుముందు విధుల్లో ప్రతిభ కనబరిచిన ఆడిట్ అధికారులకు గవర్నర్ పురస్కారాలు అందచేశారు. సీనియర్ డీఏసీ డీ రాజశేఖర్ వందన సమర్పణ చేశారు.

గ్లోబల్ లీడర్‌గా హైదరాబాద్

- ఆర్బిట్రేషన్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా, గ్లోబల్ లీడర్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఏఐఎంసీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలీలో శుక్రవారం జరిగిన 'కామన్వెల్త్ మీడియేషన్-ఆర్బిట్రేషన్ కాన్ఫరెన్స్-2024'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభమనీ, కానీ భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండటం ఆ వ్యవస్థకు సవాలుగా మారిందని అభిప్రాయపడ్డారు. కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమని చెప్పారు. మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. దీనికోసం ఏఐఎంసీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దీని పరిధి ప్రపంచం మొత్తానికి వ్యాపించి ఉండటం సంతోషంగా ఉందనీ, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతి అంతర్జాతీయంగా పెరుగుతుందని చెప్పారు. ఐఏఎంసీ సేవల్ని గ్లోబల్ ఇన్వెస్టర్లు, బడా పారిశ్రామికవేత్తలకే పరిమితం చేయొద్దనీ, సామాన్యులు, చిన్న సంస్థలకు కూడా సేవల్ని అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే తదితరులు పాల్గొన్నారు.

పండుగలా ప్రజా పాలన విజయోత్సవాలు

- 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవ సభ
- గడప గడపకూ పథకాల ప్రచారం : అధికారుల సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి
- హాజరైన మంత్రులు



వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో కార్నివాల్, లేజర్ షో

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో సర్కారు చేపట్టిన పథకాల అమలు, కార్యక్రమాలను ప్రతి గడప గడపకూ చేరేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విషయంపై క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్‌లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు దినోత్సవం నిర్వహించనున్నట్టు వివరించారు. వచ్చేనెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్, లేజర్ షో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆ మూడు రోజుల ఉత్సవాల్లో మహిళలు, పిల్లలు, పౌరులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ స్థాయి నుంచి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ప్రజా విజయోత్సవాలను పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్‌సైట్‌లో , సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలింలు, తదితర ప్రచార అంశాలను, ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సులపై హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలీండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకుని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా చోంగ్తు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమీషనర్లు సివి ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, సీఎంఓ అధికారులు షానవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రీ వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరయారు.

25 నుంచి బ్యారేజీలపై మలిదశ విచారణ

తాజా, మాజీ ఐఏఎస్‌లకూ పిలుపు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై ఈనెల 25 నుంచి మలిదశ విచారణ ప్రారంభం కానుంది. ఈమేరకు కాళేశ్వరం న్యాయ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రయత్నాలు చేస్తున్నారు. కోల్‌కతా నుంచి గురువారం హైదరాబాద్ వచ్చిన జస్టిస్ ఘోష్ సాగునీటి శాఖ అధికారులు, ఇతర నిపుణులతో భేటి అయ్యారు. పలు సమావేశాల అనంతరం భవిష్యత్తు విచారణపై దృష్టిసారించారు. వచ్చే సోమవారం నుంచి మలి దశ విచారణకు రంగం సిద్ధం చేస్తున్నారు. శుక్ర, శనివారాల్లో సమీక్షలు పూర్తయ్యాక, సోమవారం నుంచి చేసే పనులపై దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. అక్టోబరు నెలాఖరుతో కమిషన్ గడువు ముగియగా, డిసెంబరు నెలాఖరు వరకు ప్రభుత్వం పొడిగించింది. ఇప్పటికే తాజా మాజీ ఈఎన్సీలు, సీఈలు, ఎస్ఈలు, ఈఈలను బహిరంగ విచారణలో కమిషన్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత విచారణలో మరికొందరు ఇంజినీర్లతో పాటు నీటిపారుదల, ఆర్థిక శాఖల్లో పనిచేసినా తాజా మాజీ ఐఏఎస్‌లను కమిషన్ బహిరంగ విచారణకు పిలవనున్నట్టు సమాచారం. అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విజిలెన్స్ నివేదికను సైతం కమిషన్ పరిశీలించనుంది. రోజుకు 14 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది. అలాగే కాంట్రాక్టర్లతోపాటు కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేసిన ఇతరులను విచారిస్తారు. బ్యారేజీల పనుల్లో సబ్ కాంట్రాక్టర్ల వ్యవస్థపై కమిషన్ దృష్టి సారించింది. ఇంజినీరింగ్ అంశాలన్నీ పూర్తయిన తర్వాత ఆర్థిక అంశాలు, నిధులకు సంబంధించిన విషయాలపై దృష్టిసారించనున్నట్టు తెలిసింది. గణాంక అధికారులను సైతం విచారణకు పిలవనున్నారు. అయితే మూడు బ్యారేజీలకు సంబంధించి మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి కమిషన్ లేఖ రాసినట్టు సమాచారం.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి : కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కులగణనను పూర్తిచేసి బీసీ రిజర్వేషన్లను పెంచి, కాంగ్రెస్‌పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు త్వరలో డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక ఇస్తామని చెప్పారు. శుక్రవారంనాడామె తన నివాసంలో తెలంగాణ జాగృతి ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. దీనికోసం ఇప్పటికే అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించామనీ, వాటన్నింటినీ క్రోడీకరించి నివేదిక రూపొందిస్తామన్నారు.

ప్రజావాణి వల్ల అందిన ఎలక్ట్రికల్ ఆటో

- ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారుడు మేథరి అశోక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ప్రజావాణి వల్ల హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు చెందిన మేథరి అశోక్‌కు స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందింది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోను తీసుకుని అశోక్ వచ్చారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను అందులో ఎక్కించుకుని కాసేపు తిప్పారు. ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్‌కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరైంది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించి పోవడం వల్ల ఆటో ఇవ్వడం కుదరదని డీలర్ చెప్పారు. దీంతో అశోక్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల కింద దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. ఎలక్ట్రికల్ ఆటో ద్వారా రోజుకు కనీసం వేయి రూపాయలు సంపాదిస్తున్నట్టు మేథరి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌కు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

సాగర్ అదానీయే కీలకం

రూ. వేల కోట్ల ముడుపుల యవ్వారం ఆయన మొబైల్ ఫోన్లోనే : రాయిటర్స్



న్యూఢిల్లీ : భారత అపర సంపన్నుడు అదానీ, ఆయన మేనల్లుడు సాగర్‌తో పాటు మరో ఆరుగురిపై మోసం, లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైంది. అయితే, ఈ వ్యవహారంలో సాగర్ అంబానీనే కీలకంగా వ్యవహరించాడని తెలుస్తున్నది. లంచాలకు సంబంధించి ఎవరికి ఎంత ఇవ్వాలన్న సమాచారాన్ని ఆయన తన ఫోన్లో డాక్యుమెంట్ చేసి పెట్టుకున్నాడని సమాచారం. ఈ విషయాన్ని ప్రముఖ న్యూస్ ఏజెన్సీ రాయిటర్.. కోర్టు ఫైలింగ్స్ ఆధారంగా పేర్కొన్నది. తరచూ వాట్సప్ సందేశాల్లో ఇది ఉన్నదని వివరించింది. యూఎస్ ప్రాసిక్యూటర్లు దీనిని 'బ్రైబ్ నోట్స్'గా ఆరోపించారు.

ఎవరీ సాగర్ అదానీ?

భారత సంపన్న కుటుంబంలో పుట్టిన సాగర్ అదానీ(30).. గౌతమ్ అదానీకి మేనల్లుడు. అదానీ గ్రూపులో ఆయన కీలకంగా ఉన్నాడు. 2015లో అదానీ గ్రూపులో చేరాడు. ఆ తర్వాత అనతి కాలంలోనే సంస్థలో అనేక ర్యాంకులను అధిరోహించాడు. ముఖ్యంగా, అదానీ గ్రీన్ ఎనర్జీ విషయంలో వ్యూహాలు, ఆర్థిక వ్యవహారాల్లో ఆయన కీలకంగా ఉన్నారు. అయినప్పటికీ, ఆయన పేరు బయటకు అంతగా వినబడేది కాదు. అయితే, ప్రస్తుత వ్యవహారంలో ఆయన పేరు బయటకు రావటంతో సాగర్ అదానీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఆర్థిక వ్యవహారాల్లోనూ ఆయన కీలకంగా వ్యవహరించేవాడని తెలుస్తున్నది.

గౌతమ్ అదానీతో అత్యంత దగ్గరగా పని చేశాడనీ, పవర్ కంపెనీలతో సమావేశాలకు హాజరయ్యేవాడనీ, సీనియర్ ఎగ్జిక్యూటీవ్‌లతో ముడుపుల గురించి చర్చించేవాడని కోర్ట్ ఫైలింగ్స్ ప్రకారం రాయిటర్స్ పేర్కొన్నది.

అమెరికాలో మదుపర్లను మోసం చేయటం, భారత్‌లో అధికారులకు ముడుపులు ఇవ్వజూపటం వంటి ఆరోపణల విషయంలో గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై యూఎస్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసిన విషయం విదితమే. గురువారం ఆరోపణలు వచ్చిన తర్వాత వాటిని కొట్టిపారేసిన అదానీ గ్రూపు.. న్యాయపరంగా ముందుకు వెళ్తామని చెప్పింది. అయితే, అరెస్ట్ వారెంట్ జారీ కావటంతో అదానీ వ్యవహారం ఆసక్తికరంగా మారిందని విశ్లేషకులు చెప్తున్నారు.



అదానీ సంక్షోభాన్ని అధిగమిస్తాం వైట్‌హౌస్

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య సంబంధాలు బలమైన పునాదులపై నిర్మించబడ్డాయని వ్యాఖ్యానిస్తూ భారత్ శతకోటీశ్వరుడు గౌతమ్ అదానీపై వచ్చిన ముడుపుల వ్యవహారాన్ని అధిగమిస్తామని వైట్‌హౌస్ విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. అదానీపై అమెరికా కోర్టులో నమోదైన అభియోగ పత్రంపై స్పందించాల్సిందిగా కోరగా వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరినె జేన్ పియర్రె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణల గురించి ప్రభుత్వానికి తెలుసా అని ప్రశ్నించగా తెలుసునని చెప్పారు. ఈ విషయంలో తాను చెప్పగలిగేది ఒక్కటేనన్నారు. భారత్, అమెరికాల మధ్య ధృఢమైన బంధం వుందని అన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య నెలకొన్న సంబంధాలు, పలు అంతర్జాతీయ అంశాలపై సహకారం పునాదిగా ఈ బంధం ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభం నుండి గట్టెక్కగలమని తాము విశ్వసిస్తున్నట్లు పియర్రె చెప్పారు.

విద్యుత్ రంగంలో 'విధానపరమైన అవినీతి'

పబ్లిక్ సెక్టార్, పబ్లిక్ సర్వీసెస్ పీపుల్స్ కమిషన్ ఆందోళన

కేంద్రం నిర్ణయాలతో వినియోగదారులపై భారాలు, ప్రయివేట్ సంస్థలకు లాభాలు : సమగ్ర విచారణకు డిమాండ్

న్యూఢిల్లీ : విద్యుత్ రంగంలో విధానపరమైన అవినీతిపై పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టార్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ (పీఎస్‌పీఎస్‌పీఎస్) ఆందోళన వ్యక్తం చేసింది. అదానీ గ్రీన్‌తో సహా అనేక కంపెనీలు భారత సోలార్ పవర్ ప్రాజెక్టుల్లో వేల కోట్ల లంచాలు వెదజల్లాయనే ఆరోపణలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని పేర్కొంది. భారత విద్యుత్ రంగానికి చెందిన అధికారులు, కార్పొరేట్ ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ఈ అవినీతిపై సమగ్ర విచారణ చేసిన ఆరునెలల్లో పార్లమెంట్ ముందు ఉంచాలని డిమాండ్ చేసింది. ఈమేరకు పీఎస్‌పీఎస్‌పీఎస్ శుక్రవారం ఒక మీడియా ప్రకటన విడుదల చేసింది. అదానీ గ్రూపుపై అమెరికాలో నమోదైన కేసు కార్పొరేట్ అవినీతి గురించి మాత్రమే కాకుండా ఎంత మోసపూరిత విధానాలను అవలంభిస్తున్నారో అనే విషయాన్ని కూడా పేర్కొందని తెలిపింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న వ్యాపార విధానాలు దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులను ఎంతగానో మోసం చేస్తున్నాయని విమర్శించింది.ఈ అవినీతికి దారితీసిన పరిస్థితులపై స్వతంత్ర న్యాయపరమైన పర్యవేక్షణలో సీబీఐ, ఈడీ, సీబీడీటీ వంటి దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని, యూఎస్ ఎస్ఈసీ, ఎఫ్‌బీఐ నుంచి సాక్ష్యాధారాలను సేకరించాలని డిమాండ్ చేసింది. కేంద్ర విద్యుత్ శాఖ ఇటువంటి తప్పుదారి పట్టించే విధానాలను అవలంబించడం, రాష్ట్రాలకు చట్ట విరుద్ధమైన ఆదేశాలు జారీ చేయడం, ఇందులో భారత బడా వ్యాపారుల పాత్ర, వారు ఎంత లాభం పొందారు?, పీపీఏల ఏకపక్ష విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర, దేశంలో విద్యుత్ వినియోగదారులకు ఎంత నష్టం జరిగింది?, అనే అంశాలపైనా దర్యాప్తు చేయాలని కోరింది. అమెరికా నమోదు చేసిన కేసులో ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత నాయకులు, అధికారులు, వ్యాపారులు, ప్రమోటర్లు భారతదేశ విద్యుత్ రంగంలో కార్యాకలాపాలు చేపట్టకుండా బ్లాక్ లిస్ట్ చేయాలని పీఎస్‌పీఎస్‌పీఎస్ డిమాండ్ చేసింది. కేంద్ర విద్యుత్ శాఖ 2003 విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11ను ఏ విధంగా ఉల్లంఘిస్తుందో, దుర్వినియోగం చేస్తుందో గతంలో తాము విడుదల చేసిన 2022 జూన్ 2, జూన్ 30, ఈ ఏడాది ఆగస్టు 16న విడుదల చేసిన ప్రకటనల్లో పదేపదే ఎత్తిచూపామని పీఎస్‌పీఎస్‌పీఎస్ గుర్తు చేసింది. సౌర విద్యుత్ కేంద్రాల నుంచి రాష్ట్రాలు తమ మొత్తం విద్యుత్ అవసరాల్లో 10 శాతాన్ని కొనుగోలు చేయాలని కేంద్రం ఆదేశించిందని, రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితి, యూనిట్ ధర వంటి అంశాలతో సంబంధం లేకుండా ఈ కొనుగోలు బాధ్యతను నిర్దేశించిందని పీఎస్‌పీఎస్‌పీఎస్ విమర్శించింది. కేంద్రం దేశవ్యాప్తంగా కావాలనే బొగ్గు పరిస్థితిని సృష్టించి, బొగ్గు కొరతను ఎదుర్కొవడానికి విదేశీ సంస్థల నుంచి బొగ్గును కొనుగోలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించిందని గుర్తుచేసింది. కేంద్రం తీసుకున్న ఈ రెండు చర్యలు దేశవ్యాప్తంగా వినియోగదారులపై ఆర్థిక భారం మోపడమే కాకుండా, అధికార పార్టీకి సన్నిహితంగా ఉండే కొన్ని దేశీయ ప్రయివేట్ వ్యాపార సంస్థలకు ప్రయోజనం చేకూర్చాయని విమర్శించింది.

అదానీ లంచాలపై నాన్చుడే!



(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి గతేడాది అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌పైనా సెబీ పక్షపాత విచారణ జరిపిందనే తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. అదే తరహాలో ఇప్పుడు కూడా అదానీ గ్రీన్ ఎనర్జీ ముడుపుల వ్యవహారంపై విచారణ సాగే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తం అవుతోన్నాయి. భారత్‌లో సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం అదానీ రూ.2వేల కోట్ల పైగా లంచాలు ఇచ్చారని అమెరికన్ కోర్టులో అభియోగాలు నమోదయిన విషయం తెలిసిందే.

దీనిపై పెట్టుబడుల రెగ్యూలేటర్ సెబీ రహస్య విచారణను చేపట్టే అంశాన్ని పరిశీలిస్తుందని జాతీయ మీడియాలో రిపోర్టులు వస్తున్నాయి. అదానీ గ్రూప్ నిబంధనలను ఉల్లంఘించిందా లేదా అనే దానిపై విచారణ చేయనుందని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వ్యక్తులు పేర్కొన్నట్టు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. అదానీ ముడుపుల అభియోగంపై ప్రాథమిక నిజనిర్ధారణ ప్రక్రియ రెండు వారాల పాటు కొనసాగుతుందని, ఆ తర్వాత అధికారికంగా దర్యాప్తు ప్రారంభించాలని సెబీ భావిస్తోన్నట్లు తన పేరు చెప్పుకోవడానికి ఆసక్తి చూపని ఓ అధికారి పేర్కొన్నారు.భారత్‌లో ఇంధన ప్రాజెక్టులను తమకు అనుకూల విధానాలతో అదానీ కంపెనీలు, ఆ సంస్థ ఛైర్మన్ పొందుతున్నారని.. ఇందులో అధికారుల ప్రమేయం కూడా ఉందని మార్చి 15న బ్లూమ్‌బర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. దీనిపై మార్చి 19న అదానీ గ్రీన్ ఖండనను విడుదల చేస్తూ.. తాము ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ప్రకటించింది. బుధవారం అమెరికా కోర్టులో దీనిపై అభియోగాలు నమోదు కావడం గమనార్హం.

అదానీ కంపెనీల పరపతికి కోత

అదానీ మోసాలపై అంతర్జాతీయ ఏజెన్సీలు మాత్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మూడు అదానీ గ్రూప్ సంస్థల పరపతికి గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి కోత పెట్టింది. అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్స్‌కు ప్రతికూల రేటింగ్‌ను ఇచ్చింది. ఈ రెండు కంపెనీల రేటింగ్‌ను బిబిబి మైనస్‌కు తగ్గించినట్టు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీకి కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. ఇంతక్రితం వీటికి బిబి ప్లస్ రేటింగ్ ఉంది. ఎస్అండ్‌పి తాజా నిర్ణయంతో ఆయా కంపెనీలకు నిధుల సమీకరణ క్లిష్టంగా మారనుంది. అదానీ గ్రూపు కంపెనీల డైరెక్టర్ల బోర్డుల్లో సీనియర్ మేనేజ్‌మెంట్ (సిఇఒలతో సహా)లో అదానీ కుటుంబ సభ్యులు ఉండటం వల్ల వారు వ్యాపార వ్యూహం, వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక విధానాలు, రిపోర్టింగ్, నిర్వహణ అంశాలను గణనీయంగా ప్రభావితం చేయగలరని ఎస్అండ్‌పీ పేర్కొంది. వివిధ గ్రూప్ కంపెనీలు ట్రెజరీ, ఫైనాన్స్, టెక్నికల్ విభాగాలలో ఒకే రకమైన సమాచారాన్ని పంచుకుటున్నాయని విమర్శించింది. ఇది అదానీ గ్రూపు సంస్థల నిర్వహణ, పాలనపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని తెలిపింది. అదానీ లంచాలపై ఆరోపణలు రుజువైతే, అది కాలక్రమేణా కంపెనీ కార్యకలాపాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎస్అండ్‌పీ పేర్కొంది.

అమెరికా కంటే భారత్‌కే ఎక్కువ ఆసక్తి వుండాలి

- తక్షణ దర్యాప్తు అవశ్యం
- అదానీ కేసుపై పలు పత్రికల సంపాదకీయాల వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : అదానీ కేసు విచారణపై అమెరికా కన్నా భారతదేశమే ఎక్కువ ఆసక్తి చూపాలని, చొరవ తీసుకోవాలని పలు జాతీయ మీడియాలు తమ సంపాదకీయాల్లో పేర్కొన్నాయి. తక్షణమే ఈ అభియోగాలపై దర్యాప్తు చేపట్టాల్సిన ఆవశ్యకతను ముక్త కంఠంతో స్పష్టం చేశాయి. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం గౌతమ్ అదానీతో పాటు ఆ గ్రూప్‌నకు చెందిన మరో ఆరుగురు ఎగ్జిక్యూటివ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2.029 కోట్ల ముడుపులు ఇవ్వజూపడం లేదా ఇస్తామని వాగ్దానం చేయడం వంటివి జరిగాయని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలిపింది. ఇందుకు సంబంధించి 54పేజీల నేరాభియోగపత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేశారు.

ఈ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రభుత్వ సౌర విద్యుత్ కాంట్రాక్టులపై తాజా వివాదం రేగింది. అదానీతో ప్రధాని మోడీ సంబంధాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

ఈ నేపథ్యంలో అదానీ చుట్టూ రేగిన వివాదంపై పత్రికల సంపాదకీయాలు ఏమన్నాయో చూద్దాం :

అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఇసి) అభియోగాలు, నిధుల సమీకరణపై గల ప్రభావాల దృష్ట్యా ఈసారి అదానీలు మరింత క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కొనాల్సి వుంటుందని టైమ్స్ ఆఫ్ ఇండియా తన సంపాదకీయంలో పేర్కొంది. చాలా తక్కువ సమయంలోనే ఇన్ని వివాదాల్లో ఒక బడా కార్పొరేట్ సంస్థ చిక్కుకోవడం చాలా అరుదని వ్యాఖ్యానించింది. పలు దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే అదానీ గ్రూపు వంటి సంస్థకు అంతర్జాతీయంగా ఇది మంచిది కాదని పేర్కొంది. సమీప భవిష్యత్తులో అమెరికాలో ఈ సంస్థ నిధులు సమీకరించడం ఇక క్లిష్టతరమవుతుందని వ్యాఖ్యానించింది. భారత్‌లో కూడా ఈ గ్రూపు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన వారు మరోసారి తీవ్రంగా దెబ్బ తిన్నారు. దీంతో స్వదేశంలో ఈ గ్రూపు పట్ల ఇన్వెస్టర్లు, రుణదాతల్లో కచ్చితంగా ఒక అప్రమత్తత నెలకొంటుంది. వివిధ రంగాల్లో మౌలిక వసతుల రూపకల్పన,నిర్మాణ కార్యకలాపాలే అదానీ కీలక వ్యాపారమైనందున వీటికి నిధుల దాహం కూడా అధికమే, అందువల్ల పెద్ద మొత్తంలో నిధుల సమీకరణ కోసం ఆధారపడక తప్పదు. అయితే విదేశాల్లో బిజినెస్ చేయాలనుకుంటున్న అమెరికన్ కంపెనీలకు సక్రమంగా లేదంటూ ఎఫ్‌సిపిఎ (విదేశీ అవినీతి కార్యకలాపాల నిరోధక చట్టం) ను రద్దు చేయాలని ట్రంప్ తన మొదటి పదవీ కాలంలోనే భావించారు. ఇక ట్రంప్ తన తాజా పదవీ కాలంలో ఈ రద్దుతో ముందుకు సాగాలనుకోవడం మంచి వ్యూహం కాకపోవచ్చునని వ్యాఖ్యానించింది.

ఈ అభియోగాల్లోని వాస్తవాలను వెలికి తీయడంలో అమెరికా సంస్థల కన్నా భారత సంస్థలే మరింత వేగంగా, ఆసక్తిగా, చొరవ తీసుకుని పని చేయాల్సి వుందని డెక్కన్ హెరాల్డ్ పత్రిక తన సంపాదకీయంలో పేర్కొంది. "ప్రధాని మోడీ, బిజెపి అదానీకి సన్నిహితంగా వున్నప్పటికీ.. ఈ గ్రూపు దుర్వినియోగం అభియోగాల నేపథ్యంలో రక్షణ కల్పించకూడదు. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తిరస్కరించింది. అయితే మొత్తంగా అభియోగాలన్నింటినీ స్థూలంగా తిరస్కరించడమనేది విశ్వసనీయ ప్రతిస్పందన కాబోదు. అదానీ గ్రూపుపై ఆరోపణలు వచ్చినప్పుడల్లా బిజెపి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమర్ధించాలనే చూస్తోంది. కానీ, ఇప్పుడు 'చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని పార్టీ వ్యాఖ్యానిస్తోంది. అయితే అది జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంది.' అని ఆ సంపాదకీయం పేర్కొంది.

ఈ విషయంపై స్పష్టత రావాలంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ అవసరమని ట్రిబ్యూన్ సంపాదకీయం వ్యాఖ్యానించింది. విచారణ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం కూడా స్పష్టం చేసింది. భారతీయ మార్కెట్లను దెబ్బతీయడానికి అంతర్జాతీయంగా పన్నిన కుట్రలో భాగమే ఇది అంటూ బిజెపి ప్రతినిధి వ్యాఖ్యానించడం చూస్తుంటే భారతీయ ఇన్వెస్టర్ల తెలివితేటలను అవమానించడమే అవుతుందని పేర్కొంది. ముడుపులు ఇతరులకు అందాయా లేదా, సెబీ కేవలం ఒక సాధనంగా మాత్రమే వుందా లేదా అన్న విషయాలను భారత పౌరులు కచ్చితంగా తెలుసుకోవాల్సి వుందని ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం పేర్కొంది.

ప్రముఖంగా ఫ్రంట్ పేజీల్లో ఆంగ్ల పత్రికల పతాక శీర్షికలు

ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై అమెరికా న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలైన వార్తను దేశవ్యాప్తంగా పలు ఆంగ్ల దినపత్రికలు ప్రముఖంగా ఫ్రంట్ పేజీలో ప్రచురించాయి. 'అమెరికా సౌర తుపానులో చిక్కుకున్న అదానీ' అనే పతాక శీర్షికతో ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఈ వార్తను ప్రముఖంగా ఇచ్చింది. ఈ పరిణామాలతో అదానీ గ్రూపు స్టాక్‌లు ఎలా భారీగా పతనమయ్యాయో, మార్కెట్‌లో రూ.26లక్షల కోట్లు కంపెనీ నష్టపోయిన వైనాన్ని వివరించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి బాగోతాన్ని కూడా ఇచ్చింది.

'సౌర విద్యుత్ కుంభకోణం దర్యాప్తులో అదానీని అభిశంసించిన అమెరికా' అనే శీర్షికతో మింట్ ఈ వార్తను ప్రముఖంగా ఇచ్చింది. అదానీ ఇచ్చిన ముడుపుల వివరాలను కూడా ఇచ్చింది. అలాగే ఈ ఆరోపణలకు ప్రతిగా తాము చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామంటూ అదానీ గ్రూపు చేసిన ప్రకటన కూడా ఇచ్చింది.

టెలిగ్రాఫ్ తనదైన శైలిలో హెడ్డింగ్‌ను 'జస్టిస్ ఫర్ ఆ(ల్)దాని' అని పెట్టింది. బిజెపిని గౌతమ్ గ్లాడియేటర్స్‌గా వ్యాఖ్యానించింది.

'అదానీ, ఆయన మేనల్లుడుపై అమెరికాలో అరెస్టు వారంట్లు' అన్న శీర్షిక ట్రిబ్యూన్‌లో వచ్చింది. 'అదానీని కదిలించిన అమెరికా అభియోగాలు' అన్న శీర్షికతో ఎకనామిక్ టైమ్స్ వార్త ఇచ్చింది. విదేశాల్లో నిధులు సమీకరించడం ఈ గ్రూపునకు కష్టమైందని వ్యాఖ్యానించింది.

సోలార్‌లో అగ్రగామిగా సన్‌టెక్ ఎనర్జీ

'సన్‌టెక్' ట్రూజోన్ సోలార్‌కు ప్రచారకర్తగా సూపర్‌స్టార్ మహేశ్‌బాబు

ఉజ్వల భవిష్యత్ అందించే లక్ష్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతదేశ సోలార్ ఎనర్జీ సెక్టార్లో 2008 నుంచి అగ్రగామిగా కొనసాగుతున్న సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రయివేటు లిమిటెడ్‌కు సూపర్ స్టార్ మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. అత్యాధునిక పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో భాగంగా కంపెనీ నూతన బ్రాండ్ 'ట్రూజోన్ సోలార్' కోసం మహేశ్ బాబు ప్రచారం చేయనున్నారు. ఉజ్వలమైన, పచ్చటి భవిష్యత్ కోసం సౌరశక్తిని అందించేందుకు సన్‌టెక్ ఎనర్జీ లక్ష్యంగా ముందుకెళ్తోంది. పర్యావరణ ప్రేమికుడైన సినీ హీరో మహేశ్‌బాబుతో కలిసి భారతీయ సోలార్ మార్కెట్లో తన వ్యాపారాన్ని విస్తరించాలనుకుంది. భారతదేశ పునరుత్పాదక ఇంధన వనరుల్లో వచ్చే ఐదేండ్లలో 10రెట్లు వృద్ధిని సాధించాలని 'సన్‌టెక్' లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఇటీవల మహేశ్‌బాబుతో ఈ బ్రాండ్ తొలి కమర్షియల్ యాడ్ షూటింగ్ పూర్తయింది. ఈ యాడ్ షూటింగ్‌కు చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. కంపెనీ ఇప్పటికే నివాస గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థల వినియోగదారులకు రెండు లక్షలకు పైగా సోలార్‌ను అందిస్తోంది. ఆన్‌గ్రిడ్, హైబ్రిడ్ రూఫ్‌టాప్, గ్రౌండ్‌మౌంటెడ్ సోలార్ సిస్టమ్స్, అనుబంధ ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలిచింది.

భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగం

పర్యావరణానికి, సుస్థిరాభివృద్ధికి కృషిచేస్తున్న సన్‌టెక్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ వారి 'ట్రూజోన్ సోలార్‌కు పనిచేయడం ఎంతో గౌరవంగా ఉందని హీరో మహేశ్ బాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సన్‌టెక్ ఎనర్జీ సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.భవానీ సురేశ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ మహేశ్‌బాబు భాగస్వామ్యంతో సోలార్ రంగంలో 'ట్రూజోన్ సోలార్' సౌరశక్తి వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రపంచస్థాయిలో సౌరశక్తిని విస్తరించాలనే తమ నిబద్ధతను మరింత బలపరుస్తుందన్నారు. నాణ్యతతో కూడి, ప్రత్యేక డిజైన్‌తో 'ట్రూజోన్ సోలార్'ను ఏర్పాటు చేశామని, మిగతా పరిశ్రమలకు భిన్నంగా ఉంటుందని ఎండీ తెలిపారు. రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్‌లో 2025 మార్చి నాటికి దేశంలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. మొదటిదశలో మధ్యప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర మొదలైన రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో తమ డీలర్ల నెట్‌వర్క్‌ను విస్తరిస్తామన్నారు. సౌరశక్తి ఉత్పత్తి చేసే సంస్థలకు ఆర్థిక సహకారం, రాయితీలను అందించే 'పీఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' వంటి పథకాలతో 'ట్రూజోన్ సోలార్' ముందుకెళ్తోందన్నారు. వినియోగదారులు తమ సౌర వ్యవస్థల పనితీరు, పొదుపును ఎప్పటికప్పుడూ రిమోట్ విధానంలో పర్యవేక్షించడానికి కంపెనీ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులో తీసుకొస్తుందన్నారు. ట్రూజోన్ సోలార్ ఇప్పటికే 'సన్‌టెక్ రెఫర్ అండ్ ఎర్న్ యాప్'ను ప్రారంభించిందన్నారు. ఈ యాప్ వినియోగదారుల నుంచి ప్రశంసలు పొందుతోందని తెలిపారు.





దుర్భరంగా చేనేత కార్మికుల బతుకులు

- 10న చేనేత కార్మికుల సమస్యలపై సెమినార్ : చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు
- చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయన యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-హయత్ నగర్

- అందులో వచ్చిన అంశాలతో ఓ పాలసీ తయారు చేస్తాం: రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి



నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే విద్యా కమిషన్ జిల్లాల్లో చర్చా వేదికలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి తెలిపారు. శుక్రవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు సలహాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా కమిషన్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అయిందని, ఇప్పటి వరకు దాదాపు 70 సమావేశాలు నిర్వహించినట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల్లో పర్యటిస్తూ టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతోపాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేడు విద్యారంగ పరిస్థితి దయనీయంగా ఉందని, గత పాలకులు చేసిన అరాచకాలతో విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని అన్నారు. విద్యావ్యవస్థపై దేశంలో ప్రతి 2,3 ఏండ్లకు చేసే సర్వేల్లో మన రాష్ట్రం 32 స్థానంలో ఉందని తెలిపారు. దీన్ని బట్టి రాష్ట్ర విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పర్యటిస్తూ అక్కడి విద్యా విధానంపై స్టడీ చేసి ప్రభుత్వానికి పాలసీ అందజేయనున్నట్టు చెప్పారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ సంవత్సరం ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల ఉచిత యూనిఫామ్ అందించినట్టు చెప్పారు. అనంతరం కమిటీ సభ్యులు జ్యోత్స్నారెడ్డి మాట్లాడుతూ.. చర్చకు వచ్చిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారని అభినందించారు. కమిటీ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన కమిషన్ ప్రతి నిత్యం సంస్థలతో, అనుభజ్ఞులతో సమాలోచనలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వల్ల ఇతర వర్గాల్లో తత్సంబంధాలు ఉండటం లేదని, ఆ కోణంలోనే ఆలోచన చేసి సమీకృత పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాణ్యమైన విద్యా విధానాన్ని అందుబాటు లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాగా, మహదేవపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్విత ప్రదర్శించిన నేత్రావదానం చర్చా వేదికలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారిని చైర్మెన్, జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యులు అభినందించారు. ఈ చర్చా వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీపీఆర్వో శ్రీనివాస్, ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సునిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఇస్తామన్న కొలువులు 2 లక్షలు ఇచ్చింది 53,310

(మొదటిపేజీ తరువాయి)

53,310 మాత్రమే. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట అధికారంలోకి వచ్చాక నిలబెట్టుకోలేదన్న అభిప్రాయం నిరుద్యోగ యువతలో వినిపిస్తున్నది. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీ వేదికగా ఈ ఏడాది ఫిబ్రవరి రెండున ప్రకటించింది. వివిధ శాఖల్లో పోస్టుల భర్తీ కోసం 20 రకాల నోటిఫికేషన్లకు సంబంధించిన వివరాలను పొందుపర్చింది. నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో వివరించింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చినమాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. కానీ అందులో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లను మాత్రం విడుదల చేయకపోవడం గమనార్హం. గతనెలలో మరో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామంటూ జాబ్ క్యాలెండర్‌లో ప్రభుత్వం ప్రకటించింది. గతనెలలో నోటిఫికేషన్ జారీ చేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రిలిమ్స్, జులైలో మెయిన్స్ రాతపరీక్షలను నిర్వహిస్తామని వివరించింది. కానీ ఇంత వరకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేయలేదు. ఇంజినీరింగ్ కేటగిరీ సర్వీసులకు సంబంధించి గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం గతనెలలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పినా అది కూడా కార్యరూపం దాల్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించినా అది అమలుకు నోచుకోవడం లేదు. దీంతో నిరుద్యోగులు ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అమలుకు అనుకూలంగా ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ఆ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించింది. అందులో భాగంగా గతనెల 12న ఎస్సీ వర్గీకరణను అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశమున్నది. దాని అమలుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడిన తర్వాతే ఉద్యోగాల భర్తీ కోసం కొత్త నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. దీంతో జాబ్ క్యాలెండర్ అమలు ప్రక్రియ ప్రశ్నార్థకంగా మారింది.

తొలి ఏడాదిలోనే అరలక్ష ఉద్యోగాల భర్తీ

ప్రజాపాలనలో రాష్ట్రంలో యువత భవిత మలుపు తిరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. తొలి ఏడాదిలోనే యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించామని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలను చేపట్టిందని తెలిపింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చిందని వివరించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేపట్టారని గుర్తు చేసింది. అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించిందని తెలిపింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవీ, వాయిదా పడినవీ, పెండింగ్‌లో ఉన్న ఫలితాలను విడుదల చేసిందని పేర్కొంది. ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేసిందని వివరించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా వార్షిక జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిందని గుర్తు చేసింది. దాని ప్రకారం ఉద్యోగ నియామకాల ప్రక్రియ నిరంతరం నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకే డీఎస్సీ ద్వారా 7,857 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించిందని పేర్కొంది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందించారని వివరించింది. వారిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారని తెలిపింది. గురుకులాల పరిధిలో టీజీటీ, పీజీటీ, జేఎల్, డీఎల్ పోస్టులన్నీ కలిపి 8,304 మందికి నియామకపత్రాలను అందించిందని పేర్కొంది. 563 గ్రూప్-1 పోస్టులతో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించిందని వివరించింది. ఈనెల 17,18 తేదీల్లో గ్రూప్-3 నిర్వహించామనీ, వచ్చేనెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిందని తెలిపింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలను చేపట్టిందని పేర్కొంది. గ్రూప్-4 తుది ఫలితాలను ప్రకటించిందనీ, విజయోత్సవాల సందర్భంగా నియామకపత్రాలను అందించనుందని వివరించింది. 16,067 పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందించిందని తెలిపింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ నియామక బోర్డులో 7,094 మంది స్టాఫ్ నర్సుల నియామకాలను విజయవంతంగా పూర్తి చేసిందని పేర్కొంది. వారిలో 6,956 మందికి నియామకపత్రాలను ఇచ్చిందని వివరించింది. 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్‌నర్సు) పోస్టులు, 633 ఫార్మాసిస్ట్ (గ్రేడ్-2) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపింది. మొత్తం 5,378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని వివరించింది.

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ వివరాలు

ఉద్యోగాలు భర్తీ చేసిన సంస్థ	కొలువులు
టీజీపీఎస్సీ	3,393
మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు	6,956
పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు	16,067
గురుకులాల బోర్డు	8,304
డీఎస్సీ	10,006
ఇతర సంస్థలు	441
గ్రూప్-4 నియామకపత్రాలు	8,143
మొత్తం	53,310

నేడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభ స్థానాల (ఉపఎన్నికల) ఓట్లను లెక్కించనున్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ పోరు హోరాహోరీగా సాగగా.. సీఎం ఎవరు కానున్నారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

రికార్డుస్థాయి పోలింగ్..

మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలతోపాటు నాందేడ్ లోక్‌సభకు ఇటీవల ఓటింగ్ జరిగింది. రాష్ట్రంలో 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 61.1శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజా ఎన్నికల్లో 66.05శాతం పోలింగ్ నమోదైంది. ఈ స్థాయిలో పోలింగ్ నమోదు కావడం మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో 1991లో మహారాష్ట్రలో అత్యధికంగా 71.7శాతం నమోదైంది.

ఉదయం 8గంటలకు కౌంటింగ్..

శనివారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా.. 9 గంటల నుంచి ఫలితాల సరళి తెలిసే అవకాశం ఉంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు చొప్పున 288 మంది అబ్జర్వర్లతో పర్యవేక్షణ కొనసాగనుంది. నాందేడ్ లోక్‌సభ లెక్కింపును ప్రత్యేకంగా ఇద్దరు అబ్జర్వర్లు పర్యవేక్షించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 1732 టేబుళ్లు, ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ (ఈటీపీబీఎస్)ల కోసం 592 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్రలో విజయంపై అధికార మహాయుతి, విపక్ష ఎంవీఏలు కూటములు ధీమాగా ఉన్నాయి.

జార్ఖండ్‌లో 81 స్థానాలకు..

జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగగా.. తొలిసారిగా 67.74శాతం పోలింగ్ నమోదయ్యింది. నవంబర్ 15, 2000లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఈస్థాయిలో పోలింగ్ నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక్కడ నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. అధికార జేఎంఎం మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేస్తుండగా, విపక్ష ఎన్డీయే కూడా తమదే విజయం ఖాయమని చెబుతోంది. ఇటీవల వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ జార్ఖండ్‌లో ఎన్డీయేవైపు మొగ్గు చూపాయి. ఈ రెండు రాష్ట్రాలతోపాటు కేరళలోని వాయనాడ్ లోక్‌సభ సహా 13 రాష్ట్రాల్లో 46 అసెంబ్లీ స్థానాల (ఉప ఎన్నికల) ఓట్ల లెక్కింపు కూడా శనివారం జరగనుంది.

గెలవటం మన జన్మహక్కు

కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

- తెలంగాణ బాలోత్సవం 4వ పిల్లల జాతర
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గెలవడం మన జన్మహక్కు అని ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. స్వాతంత్ర్యం రాకమునుపు స్వాతంత్ర్యం మన జన్మహక్కు అని నినదించే వారమనీ, ప్రస్తుతం మనమంతా గెలవడం జన్మహక్కు అని గుర్తించాలని కోరారు. ఆ విషయం చెప్పేందుకే బాలోత్సవం అని తెలిపారు. బాలోత్సవం కోసం తాను రాసిన రెండు పాటల నేపథ్యాన్ని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద మాజీ ఐఏఎస్ అధికారి, తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారులు కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగిన తెలంగాణ బాలోత్సవం 4వ పిల్లల జాతర ప్రారంభ సభలో సుద్దాల అశోక్ తేజ మాట్లాడారు. తన 35 ఏండ్ల సినీ జీవితంలో నేలమ్మ గేయాలు, మానవీయ గీతాలే ఎక్కువగా రాశానని గుర్తుచేశారు. పేదరికం, అనేక సమస్యలున్నా... పాటకు బాటసారిగా, పాటసారిగా ప్రయాణం మొదలు పెట్టి రాష్ట్రపతి ఉండే విజ్ఞాన్ భవన్ వరకు వెళ్లగలిగానని తన అనుభవాలను వివరించారు. ప్రతి జననంలో ఒక కళ ఉంటుందని తెలిపారు. పిల్లలు ఒత్తిడి తగ్గించుకునేందుకు ' తన కోపమే తన శత్రువు' పద్యాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. సినీ జీవితంలో తనను ఒకరు అవమానిస్తే తిరిగి వెనక్కి వెళ్లిపోవాలా? అనుకున్న సమయంలో తన కోసం తాను రాసుకున్న 'ఒకటే జననం.. ' పాటను పాడి పిల్లల్లో ఉత్సాహం నింపారు. ప్రతి ఒక్కరిలో ఒక కళ ఉంటుందనీ, దాన్ని వెలికి తీసేందుకే బాలోత్సవ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. 4వ పిల్లల జాతర 10 వేల మందితో నిర్వహించారనీ, ఐదో బాలోత్సవం 25 వేల మందితో జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి మాట్లాడుతూ మంచి మాటకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. చదువుల్లో ఎన్ని మార్కులొచ్చినా మానవత్వం లేకపోతే వృథా అని హితవు పలికారు. నేటితరం పిల్లల్లో ఉత్సాహం కనిపించకపోవడం ప్రమాద సంకేతమని హెచ్చరించారు. పెద్దవారిలా వేదాంతం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్సాహం ఉంటే ఎంత దూరమైన ప్రయాణం చేయవచ్చని సూచించారు. జీవిత ప్రయాణం ఉత్సాహంతో మొదలుపెట్టి ఉత్సాహంతోనే ముగించాలన్నారు.

బాల సాహిత్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో బాలల అకాడమీ ఉండేదని గుర్తుచేశారు. జవహర్ బాలభవన్‌లో థియేటర్ పోటీలుండేవని తెలిపారు. ప్రస్తుతం బాలభవన్ ఉన్నా... కార్యక్రమాలు లేవని విమర్శించారు. ఆ కొరతను బాలోత్సవ్ తీరుస్తున్నదని కొనియాడారు. ప్రతి మనిషి కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమైనవనీ, ఆ స్కిల్స్‌ను బాలోత్సవ్ పెంచుతున్నదని చెప్పారు. కళలు కూడా విద్యలో భాగమేనని తెలిపారు.

కె.వి.రమణాచారి మాట్లాడుతూ వినయం లేని విద్య వృథా అని తెలిపారు. తల వంచి చదివితే జీవితంలో తలెత్తుకుని తిరుగుతారని సూచించారు. చదువుతో పాటు వస్త్రధారణ, దేహం, వాక్కు ముఖ్యమంటూ శ్లోకాలను ఉటంకించారు. ఈ కార్యక్రమానికి బాలోత్సవ్ నిర్వహణ కమిటీ కార్యదర్శి సుజావతి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో బాలోత్సవ్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సోమయ్య, కోశాధికారి బుచ్చిరెడ్డి, విజ్ఞాన దర్శినీ రమేశ్, భారత్ విద్యా సంస్థల చైర్మెన్ సి.హెచ్. వేణుగోపాల్ రెడ్డి, ఎల్ఐసీ కమ్యూనికేషన్ విభాగం మేనేజర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు పిల్లలు ఉత్సాహంగా ఆటపాటలతో అలరించారు. అనంతరం వివిధ కళావిభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. బాలోత్సవ్ జాతర కార్యక్రమం శనివారం ముగియనున్నది.

నూలుతో తయారైన యూనిఫార్మ్ ప్రవేశపెట్టాలి : బాలోత్సవ్ తీర్మానం

బడి పిల్లలకు నూలుతో తయారైన యూనిఫార్మ్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలను కోరుతూ తెలంగాణ బాలోత్సవం 4వ పిల్లల జాతర -2024లో కమిటీ తీర్మానం చేసింది. పాలియెస్టర్‌కు బదులు సహజ సిద్ధ వస్త్రాలైన లినెన్‌తో పత్తితో తయారయ్యే చేనేత వస్త్రాల యూనిఫాంలనే వాడాలని ప్రతి విద్యార్థికి, ప్రతి ప్రధానోపాధ్యాయురాలికి ఉత్తరాలు రాయాలని నిర్ణయించింది. ప్రస్తుతం పిల్లలు వేసుకుంటున్న యూనిఫార్మ్ పాలియెస్టర్ కలిపిన పోగులతో తయారు చేస్తున్నందున భవిష్యత్తులో ఆరోగ్యపరంగా హానీ కలిగి ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది.

పాలియెస్టర్ దుస్తులను ఎక్కువ కాలం వేసుకునే పిల్లలకు థైరాయిడ్ వంటి హార్మోన్స్ సమస్యలు వస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నా యని గుర్తు చేసింది. కాటన్ వాడకం తగ్గడం తో అనేక దుష్పరిణాలున్నాయని హెచ్చరించింది.

లగచర్ల భూములు లాక్కోవడం సరికాదు

- తొండలు గుడ్లు పెట్టే భూములు కాదు.. సారవంతమైనవి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



నవతెలంగాణ-మునగాల

ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం లగచర్లలో గిరిజనుల భూములను లాక్కోవాలని అనుకోవడం సరికాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లగచర్లలోని గిరిజన భూములు తొండలు గుడ్లు పెట్టే భూములని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ భూములను వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 21న స్వయంగా పరిశీలించామని చెప్పారు. ఆ భూములు మంచి సారవంతమైనవని తెలిపారు. బోర్లు, లిఫ్టు ఇరిగేషన్లు ఏర్పాటు చేసుకుని వరితోపాటు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు. ఆ గ్రామంలో 150 వరకు బిల్డింగ్‌లు వున్నాయన్నారు. ఎస్టీ, బీసీ, గిరిజన పిల్లలు పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారన్నారు. అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతాన్ని బూడిద చేయటానికి పూనుకోవడం సరికాదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. పంట భూములను ఫ్యాక్టరీలకు, ప్రాజెక్టులకు, విషం వెదల్లే ఫార్మాసిటీలకు ఇచ్చేది లేదని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, అక్రమ కేసులను ఎత్తి వేయాలని అన్నారు. బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు 2లక్షల రుణ మాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. ఎన్నికల ముందు హామీలు అటుంచితే తెరపైకి కొత్త విషయాలు వచ్చాయని చెప్పారు. సమస్యలపై చర్చించేందుకు వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల లెక్క తేలింది

- ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా
- వచ్చిన దరఖాస్తులు 28698
- 22,554 ఆమోదం, 6144 తిరస్కరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా లెక్క తేలింది. ప్రస్తుత ఎమ్మెల్సీగా ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీకాలం 2025 మార్చి 29న పూర్తి కానుంది. దీంతో ఆ స్థానం ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది. ఓటర్ల నమోదు సెప్టెంబరు 30 నుంచి ప్రారంభం కాగా.. నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో మొత్తం 28698 ఫారాలు వచ్చాయి. అందులో 22554 ఆమోదించబడగా, 6144 తిరస్కరణకు గురయ్యాయి. ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఓటర్ల జాబితాను డీఈవో, కలెక్టర్లు, ఆర్డీఓ, ఇతర అన్ని కార్యాలయాల్లో పెట్టారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈవో జిల్లాల వారీగా ఓటర్లు ఇలా ఉన్నారు. డ్రాఫ్ట్ ప్రకారం జిల్లాల వారీగా ఓటర్లు - ఈ క్రమంలో 12 జిల్లాలు, 191 మండలాల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఓటు హక్కుఫారం 18, 19 ద్వారా నమోదు చేసుకున్నారు.

ఆమోదించిన దరఖాస్తులు ఇలా...

సిద్దిపేట జిల్లాలో నాలుగు మండలాలకుగాను 149, నల్లగొండ 33 మండలాల పరిధిలో 4178, సూర్యాపేట 23 మండలాల పరిధిలో 2467, యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాల పరిధిలో 826, జనగామ జిల్లా పరిధిలో 12 మండలాల్లో 810, మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలకు 1473, వరంగల్ జిల్లా పరిధిలో 13 మండలాల్లో 1923, హనుమకొండ జిల్లాలో 11 మండలాలకు చెందిన 4424, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు మండలాల్లో 264, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాల్లో 2125 మంది, ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లో 4174, ములుగు జిల్లాలో 9 మండలాలకుగాను 572 మంది దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 28698 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోగా, 22554 మంది ఉదరఖాస్తులను ఆమోదించారు. ఇందులో పురుషులు 13498, మహిళలు 9056 మంది ఉన్నారు.

2019లో తుది జాబితాలో 20888 మంది ఓటర్లు

2019లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 జిల్లాలకుగాను 191 మండలాల్లో 20888 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది 22554 దరఖాస్తులను ఆమోదించారు.

టైగర్ రిజర్వులో గ్రామాల తరలింపు పకడ్బందీగా చేపట్టండి



- కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వులు రాష్ట్రానికి ప్రత్యేకం
- ప్రజలకు విశ్వాసం కల్పించేలా పునరావాస చర్యలుండాలి
- అక్కమహాదేవి గుహలకు భూ, జలమార్గాల్లో యాత్రపై పరిశీలించండి
- సలేశ్వరం జాతరను అటవీశాఖ సర్క్యూట్‌లో చేర్చేలా కార్యాచరణ చేపట్టండి
- వన్యప్రాణుల దాడుల్లో మరణించిన వారికి పరిహారం రూ. 20 లక్షలకు పెంపుపై పరిశీలన : సమీక్షలో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల పరిధిలోని గ్రామాల తరలింపు ప్రక్రియ భావోద్వాగాలతో ముడిపడి ఉందనీ, ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా పునరావాస ప్రక్రియను చేపట్టాలని అధికారులను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఉత్తర, దక్షిణ సరిహద్దులుగా విస్తరించిన అవి మన రాష్ట్రానికి ప్రత్యేకతను చేకూర్చాయన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల గవర్నింగ్ బాడీల సమావేశాన్ని నిర్వహించారు. అందులో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెడ్మా బొజ్జు, ఆర్. భూపతిరెడ్డి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం.డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఏలూసింగ్, డీసీసీఎఫ్ ఆంజనేయులు(హెడ్ ఆఫీస్), ఓఎస్డీ శంకరన్, సీఎఫ్, ఎఫ్‌డీపీటీ రాంబాబు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), సీఎఫ్, ఎఫ్ డిపిటి శాంతారాం (కవ్వాల్ టైగర్ రిజర్వ్), డిఎఫ్ఓలు రోహిత్ (నాగర్ కర్నూల్), బాజీరావ్ పాటిల్ (ఆదిలాబాద్), రాజశేఖర్ (నల్లగొండ), శివాశిష్(మంచిర్యాల్), ఎఫ్‌డిఓ రామ్మూర్తి(మున్ననూర్) తదితరులు పాల్గొన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు సంబంధించిన వివరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రాజెక్టు డైరెక్టర్, డీఎఫ్ఓలు వివరించారు. దాని పరిధిలో 26 కోర్ (కేంద్రీకృత) గ్రామాలుండగా నాలుగు గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని వివరించారు. ఆ రిజర్వు పరిధిలోని 20 శాతం ప్రాంతాన్ని పర్యాటక అవసరాలకు వినియోగిస్తున్నామనీ, మన్ననూర్, మద్దిమడుగు, సోమశిల, దోమలపెంట ఎకో టూరిజం సర్క్యూట్లలో ప్రస్తుతం పర్యాటక సేవలు అందిస్తున్నామని చెప్పారు. స్థానికులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు.

సోమశిల, అమరగిరి, దోమలపెంట-శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లను రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. అమ్రాబాద్ టైగర్ రిజర్వు దేశంలోనే అతిపెద్ద రెండో కోర్ ఏరియా రిజర్వుగా గుర్తింపు పొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పులుల ఆహారలభ్యతకు అనుగుణంగా జింకల సంఖ్యను పెంచిన అధికారులను ప్రశంసించారు. పట్టుపురుగుల పెంపకంపై స్థానికులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. దోమలపెంట-శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లో భాగంగా అక్కమహాదేవి గుహలకు భూ, జలమార్గాల్లో యాత్రా సౌకర్యం కల్పించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. తెలంగాణ అమర్‌నాథ్‌గా ప్రసిద్ధిగాంచిన సలేశ్వరం జాతరకు వెళ్లేందుకుగానూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

వన్యప్రాణుల దాడుల ఘటనల్లో మరణించిన వారికిచ్చే నష్టపరిహారాన్ని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ శాంతారాం వివరించారు. ఆ రిజర్వు పరిధిలో తొలి విడత కింద మైసంపేట్, రాంపూర్ గూడేలను ఖాళీ చేయించామని తెలిపారు. పునరావాసం కోసం తరలించిన కుటుంబాలకు శాశ్వత పట్టాలందిం చాలనీ, రాకపోకల నిమిత్తం గ్రీన్ పాసులు ఇవ్వాలని మంత్రిని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు కోరారు. స్కూల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అటవీ ఉత్పత్తులు సేకరించే స్థానికులపై మానవత్వం చూపాలని సూచించారు.

దేశంలో అగ్రగామిగా తెలంగాణ మత్స్యశాఖ

- ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డు రావటం గర్వకారణం : మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 2024 సంవత్సరానికి గాను ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును గెలుచుకోవటం గర్వంగా ఉందని మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, డైరెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మత్స్యశాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి దృష్టికోణాన్ని గుర్తించి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వారు శుక్రవారం అధికారికంగా అందించారు. తెలంగాణ మత్స్యశాఖ దేశంలో అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు 4,13,120 సభ్యులతో పనిచేస్తున్నాయి. డిసెంబర్ 2023 నుంచి 225 కొత్త సంఘాలను ఏర్పాటు చేసి, 8,069 కొత్త సభ్యులను చేర్చడం ద్వారా సహకార సంఘాల విస్తరణను బలోపేతం చేసింది. బీమా పథకంలో భాగంగా 4.16 లక్షల మత్స్యకారుల జీవితాలను కాపాడటానికి రూ.139.77 లక్షల ప్రీమియం చెల్లించి ఆదర్శంగా నిలిచింది. కొత్త మత్స్య కుంటల నిర్మాణం కోసం రూ.2145.44 లక్షల వ్యయంతో 195.94 హెక్టార్లకు అనుమతులు మంజూరు చేసింది. మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి జలాశయం వద్ద కొర్రమీను చేపల సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఐసీఏఆర్-సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్‌వాటర్ అక్వాకల్చర్ (సీఐఎఫ్ఏ) సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో ఆధునిక మత్స్య మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. "ఇందిరా మహిళ శక్తి" పథకంలో 32 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను 60శాతం సబ్సిడీతో మహిళా సంఘాలకు అందచేయనున్నది. ఈ ఏడాది 4.56 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తితో రూ.7059.04 కోట్ల ఆదాయాన్ని సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యరంగం కీలక పాత్ర పోషించింది. ఈ విజయాలతో మన రాష్ట్రం దేశంలో మత్స్యరంగంలో నూతన ఒరవడులను సృష్టించి అగ్రస్థానంలో నిలిచింది.

హైకోర్టు తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబాబాద్‌లో మహాధర్నాకు అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. సీఎం సొంత నియోజకవర్గంలో లగచర్లలో రైతులు తిరగబడటంతో సీఎం ఖంగు తిన్నారనీ, రాష్ట్రమంతా చర్చించుకుంటున్నారని తెలిపారు. ఫార్మా విలేజ్‌ను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. 25న మహబూబాబాద్‌లో గిరిజన, దళిత రైతులతో మహాధర్నా చేపడుతున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు తీసుకున్నా.. గిరిజనులకు నష్టపరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రయివేటు కంపెనీల కోసం రేవంత్ రెడ్డి పేద రైతుల వద్ద భూములు లాక్కుంటున్నారని విమర్శించారు. ఫార్మాకు కేటాయించిన భూములను ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్‌లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉంటున్నదని తెలిపారు. 144 సెక్షన్ ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. మాజీ ఎంపి మాలోత్ కవిత మాట్లాడుతూ లగచర్లలో గిరిజనులపైన దౌర్జన్యకాండకు నిరసనగా ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. అన్ని గిరిజన సంఘాల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధర్నాకు వస్తున్నారని తెలిపారు.

మూడు నెలల్లో తేల్చాలి

(మొదటిపేజీ తరువాయి)

పదో షెడ్యూల్‌ను ఉల్లంఘించిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలనే రాజ్యాంగ లక్ష్యానికి కట్టుబడి ఉండాలంటే, ఫిర్యాదు చేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో స్పీకర్ ముందు దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల జీవితకాలం ఐదేండ్లు మాత్రమే. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా నిర్ధిత సమయంలో తీర్పు వెలువరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇక్కడ 8 నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. శాసనసభ్యుల పార్టీ ఫిరాయింపుల అంశంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లు దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదు'అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున న్యాయవాది గండ్ర మోహన్‌రావు, జె.రామచందర్‌రావు, బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తరఫున సీనియర్ లాయర్ జె.ప్రభాకర్ వాదించారు.

రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఎల్బీనగర్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము తెలంగాణలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగుపయనంలో వెళుతుండగా...శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయంలో జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, బద్దం ప్రేమ్ మహేశ్వర్ వీడ్కోలు పలికారు. రాష్ట్రపతిని కలిసే అవకాశం లభించినందుకు రాష్ట్రపతికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

టీపీఎస్ఏ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

పంచాయతీరాజ్ కార్యదర్శి రమేష్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీఎస్ఏ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ ఇన్ఫార్మర్ అనే నెపంతో పంచాయతీరాజ్ కార్యదర్శి రమేష్‌ను హత్య చేయడం తనను ఎంతో బాధించిదని అన్నారు. రమేష్ కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి, ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శులకు పోలీస్‌లు రక్షణ కల్పించాలని కోరారు.

రాచ కాల్వను సర్వే చేయాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

రాచ కాల్వను సర్వే చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్ నగర్ గ్రామ రైతులతో ఎమ్మెల్యే తన కార్యాలయంలో వారం రోజుల కిందట ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులచే మరో సారి తన కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రంక్ లైన్ కోసం మలివిడత దాదాపు 2 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్టర్ కూడా ట్రంక్ లైన్ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కావున మరోసారి రాచ కాలువ మొత్తం సర్వే చేయించి, యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాచ కాలువ సర్వే త్వరగా పూర్తి చేసి.. వచ్చే వర్షాకాలం లోపు ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు శుక్లాజ, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభను

విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్



నవతెలంగాణ- చంపాపేట్

హైదరాబాద్ సౌత్ జిల్లా సీపీఐ(ఎం) నాలుగో మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి అబ్బాస్ కోరారు. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ సౌత్ జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం సీపీఐ(ఎం) ఆఫీస్ ఎదుట జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ ప్రాంతంలో అనేక పోరాటాలు, కార్యక్రమాలు చేసినట్టు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. మూసీ హైడ్రా ఫార్మాసిటీ పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విట్టల్ మీనా, సీపీఐ(ఎం) మలక్‌పేట్ యాకుత్‌పురా కార్యదర్శి ఎం.బాలు నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, కోటయ్య, సత్తార్, రాజ్ కుమార్, ప్రసాద్ లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ - హస్తినాపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల పరిసరాల్లో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చౌరస్తా మీదుగా దాదాపు 50 కాలనీవాసులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఉదయం మరియు సాయంత్రం వేళల్లో, వివాహాలు ఉన్న రోజుల్లో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరిం చారు. ఈ విషయాన్ని గతంలో చుట్టుపక్కల కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. దానిలో భాగంగా నేడు తెలంగాణ చౌరస్తా నందు పర్యటించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు పక్కనే ఉన్న కృష్ణ వాటర్ ఛాంబర్, ట్రాన్స్ఫార్మర్స్, స్తంభాలు వెనక్కు జరిపి రోడ్డు వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి అయితే ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఎన్‌రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, పాగుల రాంబాబు, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ నారాయణలో జోనల్ స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-హయత్‌నగర్

జోన్ నారాయణ స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను నారాయణ ప్రీమియర్ లీగ్ అనే పేరుతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రాచకొండ డీసీపీ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ వనస్థలిపురం నారాయణ విద్యా సంస్థలు విద్యార్థులకు అత్యున్నతమైన అకాడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులను చేయటం కోసం ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు రవీంద్ర బాబు, మనోహర్ రెడ్డి, రమణారెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగ అధ్యక్షులు శివరంజని, మహేశ్వరి, మీనా, అకాడమిక్ డీన్స్, కో-ఆర్డినేటర్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్, అధ్యక్షులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయండి

- డీఈవోకు పీఆర్‌టీయూటీఎస్ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వేసవి సెలవులలో జరిగినటువంటి 2024 పార్లమెంట్ ఎన్నికలతో పాటు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు(ఎర్న్డ్ లీవ్స్) మంజూరుతో పాటు దసరా సెలవుల్లో టాస్ పరీక్షలను నిర్వహించిన సిబ్బందికి సీసీఎల్‌ను మంజూరు చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి వి.అశోక్ ఖైరతాబాద్ మండల అధ్యక్షులు చంద్ర రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో ఆర్.రోహిణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై డీఈవో స్పందిస్తూ.. త్వరలో సంపాదిత సెలవులు మంజూరు చేసేలా ఉత్తర్వులు ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

సురేందర్ రెడ్డి కూతురు రిసెప్షన్‌లో ప్రముఖులు



నవతెలంగాణ- నాగోల్

కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి, యశ్వంత్‌రెడ్డి రిసెప్షన్‌ను నగరంలోని ఓ కన్వెన్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి, ఇతర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి..శుభాకాంక్షలు తెలియజేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో

నూతన పండ్ల మార్కెట్ ఏర్పాటు

రైతులకు మౌలిక వసతుల కల్పనకు కృషి

ఏఎంసీ పాలకవర్గంతో కలిసి కోహెడ ప్రాంతాన్ని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ ఐఏఎస్



నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్

అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడలో నూతన పండ్ల మార్కెట్ ను నిర్మిస్తామని వ్యవసాయం, మార్కెటింగ్ సంచాలకులు పి. ఉదయ్ కుమార్ ఐఏఎస్ అన్నారు. శుక్రవారం గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ భాస్కర చారి, కమిటీ సభ్యులతో కలిసి కోహెడలో నూతనంగా నిర్మించే పండ్ల మార్కెట్ ప్రాంతాన్ని వ్యవసాయం, మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ పరిశీలించారు. నూతనంగా చేపట్టబోయే మార్కెట్ నిర్మాణ డీపీఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫేజ్-1 కింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పాలక వర్గ సభ్యులు అయనకు ముందుగా ఘన స్వాగతం పలికారు.

అనంతరం పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కొహెడ గ్రామ రెవిన్యూ పరిధిలో నూతనంగా నిర్మించే మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్‌ను నిర్మించబోతున్నట్లు తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా అనేక సదుపాయాలతో కూడిన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్‌గా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడా నిర్మిస్తామని అన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వారా రైతులు మంచి ఎగుమతులు, దిగుమతులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు త్వరలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. విశాలమైన ప్రాంతంలో మార్కెట్ నిర్మించడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. ఇక్కడికి వచ్చే వాహనాల పార్కింగ్ సమస్యలు కూడా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సీ హెచ్. బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, అధికారులు, రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు ఆర్. లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు ఈ.మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఎస్.ఇ. లక్ష్మణ్ గౌడ్, డీఇ. రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహా రెడ్డి, హర్ష విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



రోడ్ల నిర్మాణాలకు

నిధులు మంజూరు చేయండి

కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ-నాగోల్

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌ను శుక్రవారం కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత డివిజన్‌లోని హనుమాన్ నగర్ కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ హనుమాన్ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలకు, అదేవిధంగా పలు కాలనీలలో రోడ్ల అభివృద్ధి, వీధి దీపాలు మరమ్మతులు, డ్రైనేజీ ఇతర సమస్యలకు తగిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినతి పత్రం అందుకున్న కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. నాగోల్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు తగిన నిధులను మంజూరు చేయించి.. వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని చెప్పారని చెప్పారు.



సత్యం హియరింగ్ క్లినిక్ సీజ్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

నవతెలంగాణ-నాగోల్ / సిటీబ్యూరో

నాగోల్‌లో ఉన్న సత్యం హియరింగ్ క్లినిక్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ గీత ప్రసాద్, సిబ్బంది పి.శ్రీనివాస్, సిబ్బందితో కలిసి క్లినిక్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హియరింగ్ క్లినిక్ నిర్వాహకులు హన్మీరెడ్డి అర్హత లేకుండా క్లినిక్‌ను నడుపుతున్నట్టు గుర్తించారు. అదనంగా వైద్య పరికరాలు, యాంటి బయోటిక్ మందులు తనిఖీ సమయంలో దొరికాయి. దీంతో అర్హత లేకుండా, చట్టవిరుద్ధంగా క్లినిక్‌ను నడుపుతున్నట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. హన్మీరెడ్డి వైద్య నిపుణుడిగా మెడిసిన్ అభ్యసిస్తున్నాడు. ఇది అల్లోపతి చట్టం 2010 ఉల్లంఘన కిందకి వస్తుందని డీఎంఅండ్‌హెచ్ఓ తెలిపారు. అర్హత గల వైద్యులు, సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ క్లినిక్ నడపడం సరికాదనీ, ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. అనుమతి లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టీస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని గమనించామని తెలిపారు. తమ బృందం సమక్షంలో ప్రజారోగ్యం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సత్యం హియరింగ్ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన ఏ హాస్పిటల్ పైన అయినా కఠిన చర్యలు ఉంటాయని డీఎంఅండ్‌హెచ్ డాక్టర్ టి.రఘునాథస్వామి హెచ్చరించారు.

సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్

మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ - హస్తినాపురం

సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శులు ఆలేటి ఎల్లయ్య కోరారు. భూపేష్ గుప్తా నగర్‌లో పార్టీ నాయకులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేదలు, సంక్షేమం కోసం పాటుపడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఎల్బీనగర్ సర్కిల్ 2వ మహాసభ 2024 నవంబర్ 24న భూపేష్ గుప్తా నగర్‌లో మహాసభల ప్రారంభ రోజున భూపేష్‌నగర్ నుండి నందనవనం ర్యాలీ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అనంతరం జరిగే ప్రతినిధుల సభకు 70 మందితో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని, ఈ మహాసభలలో ప్రభుత్వాల పని విధానాల పట్ల సమీక్షలు జరిపి, పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారని, ఎల్బీనగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన భవిష్యత్‌లో ప్రజాపోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం రోజున జరిగే ఎల్బీనగర్ సర్కిల్ మహాసభను జయప్రదం చేయుటకు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి సహాయ సహకారాలు అందించి.. పార్టీ మహాసభలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు సహకరించాలని సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందనవనం శాఖ కార్యదర్శి మంతని యాదయ్య, చంపాపేట శాఖ కార్యదర్శి బి.దుర్గారావు, సభ్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాల ఆన్‌లైన్ బాధ్యత

ఉపాధ్యాయులకు కేటాయించొద్దు

- టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు




రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి) రాష్ట్ర అధ్యక్షులు | లచ్చుమల్ల వెంకన్న (యల్.వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్వే విరాల ఆన్‌లైన్ బాధ్యతను ఉపాధ్యాయులకు కేటాయించొద్దని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక పూట బడిలో విద్యను బోధిస్తూ రెండో పూట ఇంటింటికీ తిరిగి సమగ్ర కుటుంబ ఆర్థిక సామాజిక విద్యా సర్వేలో పాల్గొంటూ వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 28వ తేదీ వరకు వివరాల నమోదు కార్యక్రమం అయిపోతుందనీ, ఈ వివరాల ఆన్‌లైన్ నమోదు బాధ్యతలను ఇతరులకు అప్పగించి ఉపాధ్యాయులను పాఠశాలకే పరిమితం చేసి విద్యా సంవత్సరాన్ని కాపాడాలని కోరారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- కొలన్ శంకర్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కాంగ్రెస్ మోసాలను ఎండ కట్టేందుకే బీజేపీ యుద్ధం మొదలు పెడుతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. బడంగ్‌పేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు ఎత్తి చూపించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒకటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఓట్ల కోసం మోసపూరితమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. వాళ్ల మోసాలను ఎత్తిచూపేందుకే బీజేపీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం, ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటగా బైకు ర్యాలీ, బహిరంగ సభలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి.. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎత్తిచూపుతామని హెచ్చరించారు. 75 ప్రశ్నలతో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమగ్ర సర్వే గొప్పగా చేస్తున్నామని మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లోకి వెళ్లారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు చవ్వ శ్రావణ్ కుమార్, గాజుల మధు, రామిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ డే సెలబ్రేషన్స్

వృధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు , పండ్లు పంపిణీ



నవతెలంగాణ -పోచారం

ఎన్‌సీసీ డే సందర్భంగా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం నారపల్లి చైతన్య రెసిడెన్షియల్ హై స్కూల్ ట్రూప్ నెంబర్ 38 విద్యార్థులు లారీ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధాశ్రమంలోని వ్యక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులు విద్యార్థులను చూసి తమ మనుమరాళ్లను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. వారితో గడిపిన క్షణాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వృద్ధులకు అరటి పండ్లు, బియ్యం సంచులు, ఆపిల్స్, గుడ్లు, 40 చీరలు, 20 నైటీలు 20 పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 92 మంది విద్యార్థులతో పాటు మూడవ అధికారి ఎస్‌వి భారతి ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పెండ్లి రోజు సందర్భంగా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి డిప్యూటీ మేయర్ దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కే.చెన్నారెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం సెక్రటరి యేట్‌లోని తన ఛాంబర్‌లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుతో కలిసి నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన నాయకులు కే చెన్నా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పను లు చేపడుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ మాత్రం ఏదో రకంగా ప్రజలను రెచ్చగొ డుతూ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి వెళ్ళకుండా చేయాలనే కుట్ర చేస్తోంద న్నారు. వారి ప్రయత్నాలను తిప్పి కొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆర్యవైశ్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా

నవతెలంగాణ-కీసర

కీసర మండల కేంద్రంలోని మోరుగు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేదలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరండి

కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్ బీ

కార్మికుడు సోమయ్య కుటుంబానికి రూ.1.30లక్షలు అందజేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్మికులు అందరూ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసుకోవాలని కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్‌బీ అన్నారు. జవహర్ నగర్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎలక్ట్రీషియన్ సోమయ్య శుక్రవారం మృతి చెందారు. ఆయన అకాల మృతి కారణంగా కార్మిక సంక్షేమ బోర్డు నుండి రూ.1.30 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డు కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరి సంక్షేమ బోర్డు అందించే సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో డబల్ బెడ్ రూం ఇల్లు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వకపోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించిందన్నారు. అందుకే ప్రజలు బుద్ధిచెప్పి కాంగ్రెస్‌కు అధికారమిచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు అమలు చేస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని, హామీల అమలులో నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టర్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల సమాఖ్య ఇన్‌చార్జి ఎస్ కే మీరా, లలిత తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 4వ వార్డులో ఎమ్మెల్సీ నిధులు రూ.30 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, డీఈఈ బాల మురళీ, కౌన్సిలర్ మంగల్‌పురి వెంకటేష్, నాయకులు వసుపతి శ్రీకాంత్‌గౌడ్, కాలనీ ప్రెసిడెంట్‌లు ఉన్నారు.

ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని కేసీఆర్ పార్కు వద్ద ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ మున్సిపల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్‌రావు ఆధ్వర్యంలో కమిషనర్ నాగిరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర విజయ్‌రావు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పార్కులో ఏర్పాటు చేయనున్నట్లుగా తమకు తెలిసిందని అన్నారు. ఆ విధంగానే ఆటో స్టాండ్‌కు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థలం కేటాయించాలని కోరారు. తాము ఎన్నో రోజులుగా మేడ్చల్ పట్టణంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆటో డ్రైవర్లు నాగేందర్, ఇస్లాంల్, సత్యనారాయణ, కిషోర్, గణేష్ తదితరులు న్నారు.



అల్వాల్ డివిజన్‌లోని వెంకటరమణ కాలనీలో చెట్లను నరికివేస్తుండగా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ స్తంభాలు రోడ్డుపై పడ్డాయి. దీంతో కొంతసేపు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఎలక్ట్రికల్ ఏడీఈ రామాచారితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు కరెంట్ సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అధికారి సమ్మయ్య, సజీద్,ఉన్నారు. - నవతెలంగాణ-అల్వాల్

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- ఐద్వా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు సృజన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చెయ్యాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పోరాటాలు ఉంటాయని ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సృజన అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పోరాటు చేస్తామని తెలిపారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కమిటీ సమావేశాన్ని మల్కాజిగిరిలోని సీపీఐ (ఎం) పార్టీ కార్యాలయంలో లక్ష్మి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సృజన, మల్కాజిగిరి మండల కార్యదర్శి పి.మంగ హాజరయ్యారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ.. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు మానవ హక్కులే మహిళల హక్కులుగా మహిళల సమస్యల మీద సదస్సులు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని అరికట్టాలని, మహిళల మీద హింస విపరీతంగా పెరిగిందని, హింసకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో మహిళలపై దాడులు పెరగడం దారుణమని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు నాగమణి, మండల కమిటీ సభ్యులు పద్మ, నజీమా, షాహిన్, రాజ్యలక్ష్మి, సుజాత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఆదిరెడ్డి సంతాప సభ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలోని కృష్ణానగర్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఆదిరెడ్డి సంతప సభను కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఆదిరెడ్డి దశ దినకర్మ సందర్భంగా నిర్వహించిన సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం హాజరై మాట్లాడుతూ.. హెచ్‌ఎంటీ బేరింగ్ పరిశ్రమల్లో ఆదిరెడ్డి కార్మికుల ప్రయోజనాల కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. తాను ఉన్న నివాస ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఎలాంటి మచ్చలేని నాయకుడిగా నిస్వార్థ సేవతో ఎప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పనిచేసేవారని అన్నారు. కాలనీలో రోడ్ల సమస్య, నీళ్ల సమస్య, డ్రయినేజీ, విద్యుత్ సమస్య, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పెన్షనర్స్ సమస్యల పైన నిరంతరం పనిచేసే వారని అన్నారు. తన ఇంటి ముందు రోడ్డు లేకపోయినా కాలనీ మొత్తం రోడ్లు వేసిన తర్వాత నే తన ఇంటి ముందు రోడ్డు వేయించుటకు ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. అంత నిస్వార్థంగా పనిచేసిన మచ్చలేని నాయకుడు ఆదిరెడ్డి లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. మనమందరం ఆయన బాటలోని ఆదర్శంగా జీవించాలన్నారు. అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని చెప్పారు. కాగా సభను ఆదిరెడ్డి సహచరుడు పిఎస్ఎన్ మూర్తి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, హైదరాబాద్ సెంటర్ సిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, కృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి , ఆసరా కమిటీ నాయకులు రామచంద్రమూర్తి, డాక్టర్ నాగేశ్వరరావు, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు సిహెచ్ దేవిరెడ్డి, ఎస్‌బీ కాలనీ మీర్‌పేట కార్పొరేటర్ ప్రభుదాసు, మాజీ కార్పొరేటర్లు గొల్లూరు అంజయ్య ,శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎంటి నగర్ మ్యాజిక్ కౌన్సిలర్ జి. రామ్ కోటేశ్వరరావు రెడ్డి సంఘం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ చారి కోటేశ్వరరావు, ఆదిరెడ్డి కుమారుడు నరేందర్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మారేడ్ పల్లి జీఎం వినోద్ కుమార్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, బిహారి బస్తీ, తదితర ప్రాంతాలలో వారానికి ఒకసారి మంచినీటి సరఫరా అవుతుందని దానివల్ల గుక్కెడు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి స్పందించిన ఖైరతాబాద్ జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, అలాగే మారేడ్‌పల్లి జీఎం వినోద్ కుమార్, డీజీఎం విద్యాసాగర్‌లు స్పందిస్తూ వారం రోజులలో మంచినీటి ఎద్దడిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాలు, స్థానిక బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాలల గర్జనను జయప్రదం చేయాలి

- మేడ్చల్ జిల్లా మాల మహానాడు కన్వీనర్ పరుశురాం
- జాతీయ మాలల పాదయాత్ర కరపత్రం విడుదల



నవతెలంగాణ-శామీర్‌పేట

మాలల సింహ గర్జన జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా మాల మహానాడు కన్వీనర్ గుజ్జుక పరుశురాం అన్నారు. శుక్రవారం శామీర్ పేట మండల కేంద్రంలో జాతీయ మాలల పాదయాత్ర, మాలల సింహ గర్జన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలో పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సింహ గర్జనకు మాల సోదరులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు శామిర్ పేట మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజు, జనరల్ సెక్రటరీ నిరూడి బాలేష్, యువజన నాయకులు బుర్క వెంకటేష్, మండల నాయకులు వజ్జల మురళీ, మోహనకృష్ణ, లింగం, సుధాకర్, నరేష్, మూఢుచింతలపల్లి మండల నాయకులు వెంకటేష్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ , యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణను కుదించాలని భారీ ర్యాలీ

100 ఫీట్ల నుంచి 60 ఫీట్లకు తగ్గించాలంటూ

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్‌లో రోడ్డు విస్తరణను వంద ఫీట్ల నుండి అరవై ఫీట్లకు తగ్గించాలని, చెన్నాపురం చౌరస్తా నుండి జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం వరకు స్థలం కోల్పోయిన బాధితులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూల మాలలు వేసి తమకు న్యాయం చేయాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బాధితులు మీడియాతో మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు విస్తీరణలో ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలనీ, అదే విధంగా చెన్నాపురం చౌరస్తా నుండి బీజేఆర్ నగర్ కమాన్ వరకు ప్రభుత్వం తీసుకున్న 100 ఫీట్ల రోడ్డు విస్తీరణ నిర్ణయం మార్చుకొని 60 ఫీట్ల రోడ్డు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు రోడ్డు విస్తరణ పనులు ఆపేయాలని కోరారు.

పలు ప్రాంతాల్లో ప్రజాపాలన కళాయాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి' కళాకారుల 2 బందాలు "ప్రజా పాలన కళాయాత్ర" శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా బాచుపల్లి మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి నిజాంపేట, ప్రగతినగర్ పరిసర ప్రాంతాలు, శామిర్‌పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ తూముకుంట, మందాయిపల్లి, దేవరయంజాల్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి పరిధిలోని మైసమ్మగూడ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్ కృత్రిమ మేధ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి విశ్రుతకు బంగారు పతకం వరించింది. ఇటీవల నగరంలోని కాచిగూడ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయి 69కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి చాలా మంది విద్యార్థులు హాజరు కాగా ఆఖరి ఆవృతం వరకు కుమారి విశ్రుత బరిలో నిలబడి 9మందితో పోటీ పడి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులు తమ కళాశాలలో చదవడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. నేటి ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. తద్వారా వారికి శారీరక ధృఢత్వంతో పాటు మనో వికాసం కలుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మెన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి,కోశాధికారి త్రిలోక్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ డా.ఏ మోహన్,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ డా.కె పురుషోత్తం ప్రసాద్, పి.డి.వంశీ కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు కుమారి విశ్రుతని అభినందించి సత్కరించారు.

ఘనంగా నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ 22 వ డివిజన్ కార్పొరేటర్ భీం రెడ్డి నవీన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరి హర పుత్ర సేవా సమితి అధ్వర్యంలో అయప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

విద్యార్థులకు క్రీడాపరికరాలు అందజేయడం అభినందనీయమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతంశెట్టి వెంకటేశ్వరరావు అందజేస్తున్న స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమానికి చైర్మెన్ హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. శ్రేయోభిలాషి వ్యవస్థాపకులు శ్రీవిష్ణు జగతి గొప్ప మనుసుతో స్థాపించిన సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. నాగారంలోని స్కూల్‌కు స్పోర్ట్స్‌కిట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ముందు ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, స్కూల్ హెడ్ మాస్టర్ రాములు, బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రటరీ శ్యామ్ సుందర్ శర్మ, బీజేపీ మున్సిపల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, కౌన్సిలర్ శ్రీనివాస్, దీపక్ తివారి, రవీందర్‌రెడ్డి, నాగరాజు, కిషోర్, సూర్యశేఖర్‌రెడ్డి, తదితరులున్నారు.

కాలనీ గుర్తుల సైన్ బోర్డు ప్రారంభం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ తిరుమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి స్థానిక సమస్యపై కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలోని ప్రధాన సర్కిళ్లలో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా కాలనీ కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, గృహాలు, అపార్టుమెంట్లు, దేవాలయాలు తదితర చిరునామాలు సులువుగా గుర్తించవచ్చని తెలిపారు. మిగతా కాలనీలు కూడా ఇలాంటి సులభతరమైన పద్ధతులు పాటిస్తే చిరునామాలు గుర్తించవచ్చన్నారు. కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, జై సింగ్ ఠాకూర్, కృష్ణమోహన్, మురళికృష్ణ, కృష్ణమూర్తి, సీహెచ్ రాజు, బీడీ దాస్, డీఎల్ ప్రసాద్, శేఖర్, కర్నాకర్, రఫీక్, రమణ గుప్తా, శివ కుమార్ గుప్తా, రంగ సాయి, నారాయణ, రవి ప్రభు, నాయకులు జంపాల్ రెడ్డి, జైపాల్ నాయుడు, బాలరాజు, రామ కృష్ణ, వసంతరావు, నరసింహ గౌడ్, దండెం నరేందర్ పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో హైడ్రా అధికారుల పర్యాటన

పార్కు స్థలాల కబ్జాలపై దర్యాప్తు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో హైడ్రా అధికారులు పర్యటించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ సత్యనారాయణ పురం, సాయిప్రియా, సాయిఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు, పార్కు స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్కు స్థలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ.. స్థానిక కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించి నిజనిజాలను తెలుసుకున్నామని తెలిపారు. ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ సత్యనారాయణ పురం, సాయిప్రియా, సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్కు స్థలాలను కొందరు కబ్జాదారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేస్తే ఎవరూ స్పందించలేదన్నారు. ఇప్పుడు హైడ్రా కమిషనర్‌కు కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా అధికారులు దర్యాప్తు కోసం వచ్చారని చెప్పారు. ఇప్పటికైనా పార్కు స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, దేశగొని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్, మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని స్థానికులు వినియోగించుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో శుక్రవారం కాప్రా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు జగదీష్ చారి సమన్వయంతో నిర్వహించగా ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో లయన్స్ డిస్ట్రిక్ట్320సి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఇన్నారెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కే.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డా. అనిల్, దమ్మాయిగూడ పద్మ సాయి డెంటల్ డాక్టర్ దినేష్ సమక్షంలో కళ్ళ పరీక్షలు, దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ పరీక్షలు, విజయా డయాగ్నోస్టిక్స్ బృందం బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 16 మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారని తెలిపారు. 119మంది అన్ని పరీక్షలు చేయించుకోగా, 100 మందికి పైగా మహిళలు ఆధునికమైన థర్మోగ్రాఫ్ విధానంలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు సురేష్, సునీల్, ఆర్సీ మనోజ్ కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని విశ్రుత



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ కృత్రిమ మేధ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరంలో చదువుతున్న కుమారి విశ్రుత ఇటీవల కాచిగూడ విక్టోరియా ప్లే గ్రౌండ్ నందు ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 69 కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొనగా 9మందితో పోటీ పడి బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. కళాశాల కార్యదర్శి జే. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కళాశాలలో చదవడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ డా. కె పురుషోత్తం ప్రసాద్, పి.డి. వంశీ కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాప కులు విద్యార్థులు కుమారి విశ్రుతని అభినందించి ఘనంగా సత్కరించారు.

'ఎన్‌పీఎస్‌ఎస్' మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్‌పీఎస్‌ఎస్ (నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్) మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నిర్వహణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ యాప్‌ని ఉపయోగించడం ద్వారా రైతులు ఎలాంటి ఆలస్యం లేకుండా తెగులును సులభంగా గుర్తించవచ్చు. తక్షణ నియంత్రణ చర్యలను అనుసరించవచ్చు. ఇది పురుగుమందుల ఖర్చులు తగ్గిస్తుంది. తెగులును సకాలంలో నిర్ధారిస్తుంది. ఇది తెగులును సమర్థవంతంగా పర్యవేక్షించడానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలను పొందుతారు. ఈ మొబైల్ అప్లికేషన్ లైవ్ ప్రదర్శన కోసం క్షేత్ర సందర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్.సునిత, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఎస్.హొన్నప్పగౌడ, టీటీ బసవన్నెప్ప సీఐపీఎంసీ, హైదరాబాద్ నుంచి పాల్గొన్నారు. జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, ఏడీఏ ఎస్.ఎం. వెంకట రామిరెడ్డి, ఎం.శిరీష, అన్ని మండల ఎంఏఓలు పాల్గొన్నారు.



ఖాజాకుంట ఎస్టీపీ పరిశీలించిన ఈడీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా జలమండలి నిర్మిస్తున్న ఖాజాకుంట ఎస్టీపీని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈడీ ఎస్టీపీ నిర్మాణ పనులు పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఈడీ అన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో అంతర్గత రోడ్లు, లైటింగ్, సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. కార్యకలాపాల నిర్వహణకు అడ్మిన్ బిల్డింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీ సీజీఎం పద్మజ, డీజీఎం, మేనేజర్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



● జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్‌లో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను శుక్రవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేస్తూ నూతనంగా రోడ్డు వేసేటప్పుడు నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ వర్షపునీరు ఎక్కడా ఆగకుండా లెవెలింగ్ పాటించాలని తెలిపారు. ఈ మేరకు రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిం చాలని, లేని ఎడల అధికారులపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. బస్తీల అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో స్థానిక బస్తీలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా కార్పొరేటర్ కార్యాలయంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ సునీల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధిరాములు, స్థానికులు నర్సింహా రెడ్డి, ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి , దిట్టకవి గౌతమ్ తదితరులున్నారు .

బీసీ కమిషన్ బహిరంగ విచారణను విజయవంతం చేయాలి

● అధికారులతో సమీక్షలో హైదరాబాద్ జిల్లా డీఆర్వో వెంకటాచారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వెనుకబడిన తరగతుల స్థితిగతులు తెలుసుకునేందుకు బీసీ కమిషన్ నేడు నిర్వహించనున్న బహిరంగ విచారణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో శనివారం జరగనున్న బీసీ కమిషన్ బహిరంగ విచారణ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, సెక్రటేరియల్, వ్యాలిడేషన్, నోటరీ డెస్క్ బృందాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఆయా బృందాలు చేపట్టవలసిన పనులను దిశ నిర్దేశం చేశారు. అనంతరం డీఆర్వో మాట్లాడుతూ బహిరంగ విచారణను విజయవంతం చేయడానికి వివిధ టీమ్స్ తమ విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. టీం లీడర్లు వారికి కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటు పాట్లకు తావు ఇవ్వకుండా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. బహిరంగ విచారణ కార్యక్రమాన్ని పూర్తిగా రికార్డింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి ఆశన్న, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అనంతం, డీపీఆర్వో అబ్దుల్ కలీం, కలెక్టరేట్ ఏవో సదానందం, బీసీ సహాయ సంక్షేమ అధికారులు పి.నరసింహులు, ఎస్‌హెచ్‌వోలు, డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి

నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ, విద్యల వివాహానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్‌చార్జ్ సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, లక్ష్మీనారాయణ, రేష్మ, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్, అక్బర్, శివ చౌదరి, నితిన్, బండి సుధా, పొన్నం రజిత, మనీ మనీ, రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి, శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ఆయన స్వగృహంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలందరికీ పథకాలు చేరే విధంగా చూడాలన్నారు.

నవతెలంగాణ-బాలానగర్

అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి గ్రామంలోని పాత శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు, అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జేఎన్టీయూహెచ్‌లో స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ జట్లు ఎంపిక



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌లో మెన్ అండ్ ఉమెన్ ఆల్ ఇండియా సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో స్విమ్మింగ్ మెన్ అండ్ ఉమెన్ టేబుల్ టెన్నిస్ మెన్ జట్లను ఎంపికయ్యారు. జేఎన్టీయూ హెచ్ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టును కూడా ఎంపిక చేశారు. జేఎన్టీయూహెచ్ ఈ ప్రక్రియలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ దిలీప్ మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన స్విమ్మింగ్ క్రీడాకారులు డిసెంబర్ 21 నుండి 23 వరకు ఎస్ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చెన్నైలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తమిళనాడులో డిసెంబర్ 10వ తేదీ నుండి 14వ తేదీ జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్‌లో ఈయొక్క జట్టు పాల్గొంటుందని తెలిపారు.


24న భట్రాజు సంఘం కార్తీకమాస వనభోజన వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ భట్రాజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న ఆదివారం 21వ వార్షిక కార్తికమాస వనభోజన మహోత్సవ వేడుకలు గాజులరామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు, తంగేళ్ల రాధాకృష్ణ భట్‌లు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల కుల బంధువులు పెద్ద సంఖ్యలో ఈ వనసమారాధన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు, ఆ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు హాజరవుతారని తెలిపారు. కుటుంబ, వివాహ పరిచయ వేదికతో పాటు మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌ల పంపిణీ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

జేఎన్టీయూహెచ్‌లో బ్లూ టీం సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూయర్షిప్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ నిపుణులతో రెండు రోజుల 'బ్లూ టీం సైబర్ సెక్యూరిటీ' వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్‌కు ముఖ్య వక్తగా సెక్యూరిటీ కన్సల్టెంట్ ఎంటర్ సాఫ్ట్ సొల్యూషన్స్ జయకృష్ణ పాల్గొన్నారు. బలమైన, యూనిక్ పాస్‌వర్డ్‌ను ఉపయోగించడం, నకిలీ ఇమెయిల్స్ , లింక్స్ క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండడం, రద్దీ బహిరంగ వైఫై నెట్‌వర్కలను ఉపయోగించకుండా ఉండటం, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌లను పునరుద్ధరించుకోవడం, వ్యక్తి గత సమాచారాన్ని షేర్ చేయడంలో జాగ్రత్తగా ఉండటం అనే అంశములపై వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 62 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో కరెంటు అంతరాయం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యుత్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ కైత్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బాలాజీనగర్ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జనతా నగర్ ఫీడర్ పరిధిలో కైత్లాపూర్ గ్రామం, రాఘవేంద్ర బస్తీ, 15వ దశ అమ్మవారి ఆలయం వెనుక వైపు ప్రాంతం, సర్దార్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆల్ ఇండియా డీమ్డ్ యూనివర్సిటీ కెరీర్ ఫెయిర్ -2024

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దీక్ష కాలేజెస్ మేనేజింగ్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 'కెరీర్ ఫెయిర్' శుక్రవారం కొంపల్లి హొటల్ ఎస్‌పీజీ గ్రౌండ్‌లో దీక్ష జూనియర్ కళాశాల, ఎడ్యుకేషన్ అరేనా సంయుక్తంగా 'ఆల్ ఇండియా డీమ్డ్ యూనివర్సిటీ కెరీర్ ఫెయిర్ -2024' ను నిర్వహించారు. దీక్షా కాలేజ్ కొంపల్లి, ఈసీఐఎల్ దీక్ష కాలేజ్ 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు యూనివర్సిటీల ప్రొఫెసర్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సుర రవిచంద్ర రెడ్డి విద్యార్థులకు పలు మార్గదర్శకాలు చేశారు. ఈ ఫెయిర్‌లో భారతదేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు అయిన ఎస్ఆర్ఎం, అమృత, బెన్నెట్, గీతం, అమిటి, చండీగఢ్ ఎంఐటీ తదితర యూనివర్సిటీలు పాల్గొన్నాయి. కొంపల్లిలో ఉన్న వివిధ కళాశాలల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన ఎం. శ్రీకాంత్ , శ్రీనివాస్, దీక్ష కాలేజ్ స్టాఫ్ మెంబర్స్ అందరూ కలిసి విజయవంతం చేశారు.



వాయుసేన, అగ్నిపథ్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

దేశ రక్షణ సైన్యంలో చేరి దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత నేటి తరం యువత పై ఎంతగానో ఉందని భారత దేశ డిఫెన్స్ వాయు వింగ్ కమాండర్ గురు ప్రీతి తెలిపారు. శుక్రవారం కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వాయుసేన సదస్సుకి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు వాయుసేన గురుంచి వివరించారు. భారతదేశ యువత వాయు సేనలో చేరడానికి కనీస అర్హతలు అగ్నిపథ్ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. నేటితరం విద్యార్థులు వాయు సేనాలో చేరడానికి మొటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్. ప్రభాకర్, వాయు వింగ్ కమాండర్ సందీప్, ప్రొఫెసర్ ఫాదర్ విన్సంట్ , సెయింట్ ఆంథోనీ గ్రూప్స్ డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు, విద్యార్థులు, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రోడ్డు పనులను తర్వగా పూర్తి చేయాలి



● కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద, ప్రధాన రహదారిలో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరు వైపులా అంచుల వద్ద మట్టితో నింపాలని, క్యూరింగ్ చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు

● బాలానగర్ ఏసీపీ హనుమంతరావు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ర్యాంగింగ్ వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపు తుందని, ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం కఠినమైన శిక్షలు తప్పవని బాలానగర్ ఏసీపీ హనుమంత రావు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ భాగ్యారధి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధక చట్టంపై బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ర్యాగింగ్‌పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్‌లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకోరావాల న్నారు. విద్యార్థి నుల పట్ల గౌరవంగా ఉండాలని ఆయన సూచించారు. కళాశాల యజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డిఐ కనకయ్య, ఎస్‌ఐ నాయుడు, ఎస్‌ఐ హరీష్, ఎస్‌ఐ సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు, కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషి వల్ల సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు

● మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి వల్లే మూసాపేట్ డివిజన్ ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభమైనవని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తెలిపారు. రోడ్డు పునరుద్ధరణ వల్ల కొన్ని ఇండ్లు రోడ్డు లెవెల్ కంటే దిగువకు చేరి, వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని, అంతేకాకుండా చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని, స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ని సంప్రదించడంతో వెంటనే ఆ ప్రాంతంలో పర్యటించి, స్థానికుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి, స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు కూడా అక్కడికి చేరుకొని, స్థానికులకు దాదాపు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కలుషిత నీటి సరఫరా నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, ఎతులు రంజిత్, వర్షిని, తుకారాం, రాజు నర్సింహ, ప్రభాకర్, మంగమ్మ, బాలరాజు, యాదిలాల్, కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

● ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శుక్రవారం పర్యటించారు. ఈ మేరకు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానికులు ఫోన్ ద్వారా పారిశుద్ధ్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ కు విచ్చేసి స్థానికులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలో పర్యటించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జవాన్లను పిలిపించి వెంటనే పారిశుద్ధ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని జలమండలి మేనేజర్ అనిల్ కుమార్‌కు ఫోన్ ద్వారా చేసి శిథిలావస్థకు చేరిన డ్రయినేజీ మ్యాన్ హొళ్ళను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించి డివిజన్ల పరిధిలోని అభివృద్ధి పనుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని, బస్తీలలో స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకు తెస్తే వాటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సతీష్ గౌడ్ బస్తి వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రామానంద్, జగన్, పాండు నాయక్, భాగయ్య, ఆనంద్ గౌడ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీని అమలు చేయాలి

- డా.కొర్ర ఈశ్వర్ లాల్



నవతెలంగాణ-ఓయూ

సెక్రటేరియట్లో డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ వారు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు డా .కొర్ర ఈశ్వర్ లాల్ , ప్రధాన కార్యదర్శి డా. భగ్గులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ తో కలిసి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంని కలిశారు. డిగ్రీ గెస్ట్ లెక్చరర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ కన్సాలిడేటెడ్ పే, ఉద్యోగ భద్రత నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. డిగ్రీ గెస్ట్ లెక్చరర్లు సంవత్సరంలో 11 నెలలు పని చేసినా యూనివర్సిటీల ఆల్మనాక్‌ను కారణంగా చూపి ఏడు నెలలకే వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. దీనివల్ల గెస్ట్ లెక్చరర్లు వేరే పను లు చేసుకోలేక, మధ్యలో వదులుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. ఇది ప్రభుత్వ విధాన నిర్ణయం త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తానని బుర్ర వెంకటేశం తెలియజేశారు.

ముమ్మరంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ అడ్మిషన్స్ కార్యాలయంలో గ్రూపు 4లో జూనియర్ అసిస్టెంట్‌కు ఎంపికైన జూనియర్ అసిస్టెంట్స్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ శుక్రవారం చేపట్టారు. మొత్తం 375 మందికి గాను శుక్రవారం 200 వెరిఫికేషన్ పూర్తి చేశారు. శనివారం మిగత వారి సర్టిఫికెట్స్ వేరిఫికేషన్స్ నిర్వహించనున్నారు. టీజీసీపీజీఈటీ కన్వీనర్ ప్రొ.ఐన వోలు పాండురంగ రెడ్డి పర్యవేక్షణలో వెరిఫికేషన్ నిర్వహించారు.

ప్రజావాణికి ఎలక్ట్రికల్ ఆటోలో లబ్దిదారుడు..

- ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను ఆటోలో ఎక్కించుకుని సవారి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లో ఎర్రగడ్డకు చెందిన ఓ యువకుడికి స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్దిదారుడు ఆనందం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.వివరాల్లోకెళ్తే... హైదరాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్‌కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరైంది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించిపోవడం వల్ల ఆటో ఇవ్వడం కుదరదని డీలర్ చెప్పారు. దీంతో అశోక్ ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. దాంతో శుక్రవారం ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోను అశోక్ తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ లను ఎలక్ట్రికల్ ఆటోలో ఎక్కించుకొని అశోక్ సవారి చేశారు.ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎలక్ట్రికల్ ఆటో ద్వారా రోజుకు కనీసం ఒక వేయి రూపాయలు సంపాదించుకుంటున్నట్టు అతని తెలిపాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లకు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రీ లాంచింగ్ పేరిట భారీ మోసం



- 600 మంది నుంచి సుమారు రూ. 150 కోట్లు వసూలు
- బషీర్ బగ్ సీసీఎస్ ముందు ఆర్జే వెంచర్స్ బాధితుల ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రీ లాంచింగ్ పేరుతో మరో స్థిరాస్తి సంస్థ భారీ మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్ వెలుగు చూసింది. సుమారు 600 మంది నుంచి దాదాపు రూ. 150 కోట్లు వసూలు చేసి మోసం చేశారని, తమకు న్యాయం చేయాలని బాధితులు నగరంలోని బషీర్‌బాగ్ సీసీఎస్ ముందు శుక్రవారం ఆందోళనకు దిగారు. నారాయణ్ ఖేడ్, ఘట్‌కేసర్, పటాన్ చెరు, కర్తనూర్ ప్రాంతాలలో అపార్ట్మెంట్ , ఫార్మ్ ల్యాండ్ పేరిట ఆర్జే వెంచర్స్ ప్రముఖులతో ప్రకటనలు చేశారని బాధితులు వాపోయారు. 2020లో ఒక్కొక్కరి నుంచి రూ. 20 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు వసూలు చేశారని తెలిపారు. నాలుగేండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జే వెంచర్స్ ఎండీ భాస్కర్ గుప్తాతో పాటు, డైరెక్టర్ సుధారాణి ల మాటలు నమ్మి సుమారు 600 మంది సుమారు 150 కోట్లు కట్టామన్నారు. తాము ఎన్నిసార్లు అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని.. గట్టిగా అడిగితే చెక్కులు ఇచ్చారు... కానీ అవి కూడా బౌన్స్ అయ్యాయని తెలిపారు. వారిని అరెస్ట్ చేసి తాము ఇచ్చిన నగదును ఇప్పించాలని కోరారు. సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశామని... వెంచర్ కార్యాలయం సైబరాబాద్ పరిధిలో ఉందని అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

చార్మినార్ మండల విద్యాధికారిపై వేటు..!

- విధుల నుంచి తొలగిస్తూ ఆర్జేడీ ఆదేశాలు జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

చార్మినార్ మండల పరిధిలోని పాఠశాలలపై పర్యవేక్షణ లేకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించిన కారణంగా మండల డిప్యూటీ ఈవో(ఎఫ్ఏసీ), డిప్యూటీ ఐవోఎస్(రెగ్యులర్) నెహ్రుంబాబుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు హైదరాబాద్ పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఈ. విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని పాఠశాలలను తనిఖీలు చేయకపోవడం, ప్రత్యేకంగా మండలంలోని ఓ పాఠశాలలో 793 మంది విద్యార్థులు ఉన్నారో లేరో.. అసలు ఫిజికల్ వెరిఫికేషన్ చేయకుండానే కొన్నేండ్లుగా డీసీఈబీకి ఆ విద్యార్థుల రికార్డులు సమర్పిస్తూ.. క్వశ్చన్ పేపర్లు తీసుకున్నారని ఆరోపణలే ఈ సస్పెన్షన్‌కు కారణమైందని తెలిసింది. ఇదిలావుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు గడిచిన రెండేండ్లుగా జిల్లా విద్యాశాఖ మండల విద్యాధికారులను క్షేత్రస్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిం చాలనీ, స్కూళ్ల వారిగా విద్యార్థుల సంఖ్యతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూడాలని పదేపదే చెబుతున్నా. కొంతమంది అధికారులు సీరియస్‌గా తీసుకోకపోవడమే ఇందుకు కారణమని తెలిసింది.

మిర్యాన్ కుంటను పరిశీలించిన హైడ్రా అధికారులు



నవ తెలంగాణ - పోచారం

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం పోచారం మున్సిపాలిటీ అన్నాజీగూడెంలోని మిర్యాన్ కుంటను పరిశీలించారు. పదవ వార్డ్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఈ సంవత్సరం ఆగస్టు నెలలో హైడ్రాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు బృందం మీర్యాన్ కుంటను పరిశీలించారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



- దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం బ్రిగేడియర్‌తో సమావేశం
- లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- ఆశ వర్కర్లతో సమావేశం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమాలను నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డు పరిధిలోని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ప్రెసిడెంట్, బ్రిగేడియర్ సంజుదేశ్వరను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా. లాల్ బజార్ లోని హనుమాన్ దేవాలయం గేట్, బోయిన్‌పల్లి పెన్షన్ లైన్‌లోని పైజాన్ స్కూల్ గేట్, 108 బజార్ లోని గేట్‌లను తెరిచి తెరిపించాలని కోరారు, గేటు మూసేయటం వల్ల దీర్ఘకాలికంగా స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. గేట్లు తెరవాలని కోరారు. ఇందుకు బ్రిగేడియర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కంటెన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, సీనియర్ నాయకులు మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

అనంతరం నియోజకవర్గంలోని 30 మంది లబ్దిదారులకు పికెట్ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని తెలిపారు.

బాధితులకు హామీ...

అలాగే కంటోన్మెంట్‌లో ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల స్థలాన్ని కోల్పోతున్న బాధితులు అమరావతి క్లబ్‌లో సంఘ సేవకుడు తేలుకుంట సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూడా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. బాధితులకు నష్టం కలగకుండా చూస్తామని సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు

ఆశ వర్కర్లతో సమావేశం

మధ్యాహ్నం పికెట్ గ్రౌండ్‌లో రిసోర్స్ పర్సన్స్ ఆశావర్కర్స్‌తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే విధానం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ వారి అభిప్రాయాలను ఎమ్మెల్యేకు చెప్పారు. అలాగే వారు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను కూడా ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తమ కష్టానికి తగిన గుర్తింపు రావడం లేదని వారు వాపోయారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీనిచ్చారు. అలాగే సమాజంలో ఆశావర్కర్లకు, రిసోర్స్ పర్సన్స్ కు తగిన గౌరవం దక్కేలా చూస్తానని చెప్పారు.

కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలి

- రక్షణ శాఖ మంత్రికి కంటోన్మెంట్ మంచ్ వికాస్ ఈమెయిల్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కంటోన్మెంట్ మంచ్ వికాస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్టాండింగ్ కౌన్సిల్ చైర్మెన్ రాధా మోహన్ సింగ్ ద్వారా లేఖను పంపించారు. విలీనం సమస్య దీర్ఘకాలికంగా నలుగుతున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని లేఖలో వారి పేర్కొన్నారు. సరైన బడ్జెట్, సిబ్బంది, మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా కంటోన్మెంట్ వాసులు దీర్ఘకాలికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. 4.5 లక్షల మంది నివాసితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు . రక్షణ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పురోగతి సాధించినప్పటికీ, విలీన ప్రక్రియ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోందన్నారు. కంటోన్మెంట్ విలీనం వల్ల నివాసి తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సేవలు లభిస్తాయని మంచ్ వికాస్ అభిప్రాయపడింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నివాసితులకు సజావుగా భవిష్యత్తు ఉండేలా చూడాలని మంచి వికాస్ చైర్మెన్ రాధా మోహన్ సింగ్‌ను అభ్యర్థించింది కంటోన్మెంట్ వికాస్ మంచ్ పార్లమెంటరీ డిఫెన్స్ స్టాం డింగ్ కమిటీలోని మొత్తం 31 మంది సభ్యులకు లేఖలు పంపింది. అత్యవసర ప్రాతిపదికన విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని లేఖ ద్వారా అభ్యర్థిం చినట్టు మంచ్ వికాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ రవీందర్ విలేకరులకు తెలిపారు.

సీతాఫల్‌మండిలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద స్ట్రామ్ వాటర్ లైన్ ధ్వంసం కావడంతో కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని సూచించారు.అనంతరం శ్రీనివాస్ నగర్‌లోని శ్రీ హర్ష హైస్కూల్ వద్ద సీసీ రోడ్డు మంజూరు అయ్యింది. కానీ స్థానికులు తమకు సీసీ రోడ్డు వద్దు అని కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఆమె కాలనివాసుల నుంచి నో అబ్జెక్షన్ లెటర్ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతానికి ప్యాచ్ వర్క్ చేస్తామని తెలిపారు. శ్రీనివాస్ నగర్, మోహన్ రెడ్డి నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 19 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్టు తెలిపారు అలాగే రోడ్డు తవ్వే క్రమంలో సివరేజి లైన్, వాటర్ లైన్ డ్యామేజ్ జరిగిందని వాటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ హాస్పిటల్ పక్కన ఉన్న పార్క్‌ను పరిశీలించి పార్క్ పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు మొదలవుతాయన్నారు. వాకర్స్, పిల్లలు సేద తీరేలా పార్కును తీర్చిదిద్దుతామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్,వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, కుషాల్, హార్టికల్చర్ సూపర్వైజర్ సురేష్ పాల్గొన్నారు.



సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకులు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ 85వ జయంతి వేడుకలను సమాజ్‌వాదీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 36లోని పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ సమాజ్‌వాదీ పార్టీ నేత దండుబోయిన నిత్య కళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నేతలు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. నగరంలోని పేదల ఆకలి దాహార్తిని తీర్చేందుకు బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, నీలోఫర్, నిమ్స్, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ములాయం సింగ్ యాదవ్ ఎంతో ఖ్యాతిని గడించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు కషి చేస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సమాజ్‌వాదీ పార్టీని బలోపేతం చేసేందుకు త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నేతత్వంలో పార్టీ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా సమితి అధ్యక్షులు మదిరె నర్సింగ్‌రావు మాదిగ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో బేగంపేట, రాంగోపాల్ పేట డివిజన్‌లకు చెందిన ఏడుగురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 2.75 లక్షల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తితే అశ్రద్ధ చేయకుండా ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన మెరుగైన చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, కిషోర్, ఆంజనేయులు, ఆరీఫ్, శేఖర్, కిరణ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో బీసీ కులగణనకు 5న మహాధర్నా



- 6న కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో బీసీ మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయస్థాయిలో బీసీ కుల గణన నిర్వహించడంతోపాటు బీసీల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 5న దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బాలగోని బాలరాజు గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తాటి కొండ విక్రమ్ గౌడ్,కన్వీనర్ బీసీ కుల సంఘాల జేఏసీ, కేంద్ర కమిటీ అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం, లింగం గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, గొడుగు మహేష్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం, అయిలీ వెంకన్న గౌడ్ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, రావులకోల్ నరేష్ ప్రజాపతి బీసీ యువ జన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తారకేశ్వరి బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సమత యాదవ్‌లు కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...శీతాకాల పార్లమెంటు సమావేశాలను దష్టిలో ఉంచుకొని మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు 6వ తేదీన అక్కడి కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో బీసీ సంఘాల నాయకులు మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రధానంగా చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు జాతీయ జన గణంలోనే బిసి కులగణన చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక కోట కల్పించాలి అనే ప్రధాన డిమాండ్లను పార్లమెంటు ముందు ఉంచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఎలికట్టి విజయకుమార్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట కమిటి అధ్యక్షుడు, నరసింహ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శ్యామల, దేవిక, గౌతమి, సందీప్, సాయి తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్య విద్యార్థుల 'వైట్ కోట్ వేడుక'

- అపోలో డాక్టర్ రూమా సిన్హా చేతుల మీదుగా వైట్ కోట్ల అందజేత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వైద్య విద్యలో అడుగు పెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో 'వైట్ కోట్ వేడుక' ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అపోలో హాస్పిటల్స్ గైనకాలజీ గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ రూమా సిన్హా విద్యార్థులకు వైట్ కోట్లు అందజేశారు. ఈ వేడుకలకు అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సీఓఓ అపర్ణా రెడ్డి హాజరయ్యారు.

'వైట్ కోట్ వేడుక' అనేది మెడికల్ కాలేజీలో చేరడం ద్వారా ఈ గొప్ప వత్తిలోకి వేస్తున్న తొలి అడుగులు. విద్యార్థులకు ఒక చిరస్మరణీయమైన అనుభవాన్ని ఇస్తాయి. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ 2024 బ్యాచ్‌కు చెందిన 150 మంది విద్యార్థులు వైద్య వత్తిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులకు స్వాగతం పలికారు. వైట్ కోటులను ధరింపజేశారు. తర్వాత హిప్పోక్రేట్స్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కే మనోహర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



యూజీసీ - ఎంఎంటీటీసీ డైరెక్టర్‌గా ప్రొ. విజయ్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ యూజీసీ - ఎంఎంటీటీసీ నూతన డైరెక్టర్‌గా సైన్సు కళాశాల కెమిస్ట్రీ ప్రొ. విజయ్ కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం ఓయూ వీసీ ప్రొ. కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ప్రొ. విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు యూజీసీ డీన్ ప్రొ. లావణ్య,ఓయూ ఔటా అధ్యక్షుడు ప్రొ.మనోహర్ ,ప్రొ. రాం చందర్ ,ప్రొ. గంగాధర్ , ప్రొ. గిరి, ప్రొ. జలపతి , ప్రొ. పద్మావతీ ,ప్రొ. కవిత ,ప్రొ. విజయ చరణ్ ,ప్రొ. స్వాతి, ప్రొ. జలపతి, డా.నాగవేణి , ప్రొ.విజయ్ కుమార్ ,ప్రొ. మురళీధర్ రెడ్డి,ప్రొ.సక్రమ, ప్రొ. లక్ష్మ రెడ్డి , ప్రొ. సోమేశ్వర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

డైరెక్టర్‌గా ప్రొ.డి. రాజ శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రొ.డి.రాజ శేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్టేట్ సెల్ ఇన్‌చార్జి డైరెక్టర్ గా నియమిస్తూ ఓయూ వీసీ ప్రొ. కుమార్ నియామక పత్రం అందజేశారు. ప్రొ. రాజ శేఖర్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రపతిని కలిసిన చేతన



నవతెలంగాణ-ఓయూ

5. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే రూ.2,029 కోట్ల విలువైన రూ.1,750 కోట్ల లంచాలు చేతులు మారాయి. అభియోగపత్రం ప్రకారం, నిందితులు భారత ప్రభుత్వ అధికారులకు దాదాపు రూ.2,029 కోటను లంచాలుగా అందించారు లేదా ఇస్తామని వాగ్దానం చేశారు. ఇందులో 7 గిగావాట్ల విద్యుత్‌ను విక్రయించేందుకు వీలుగా 228 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.1,750 కోట్లను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులకు అందించారు. భారతీయ డబ్బును యూఎస్ డాలర్లలోకి మార్చడం ఏప్రిల్, 2022 రేటు ప్రకారం ఇచ్చేలా డీల్ కుదిరింది.


అదానీ అధికారులకు లంచం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఒడిశా, జమ్మూ కాశ్మీర్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ , ఆంధ్రప్రదేశ్‌ల విద్యుత్ పంపిణీ సంస్థలు జులై 2021 , ఫిబ్రవరి 2022 మధ్య విద్యుత్ కొనుగోలుకు అంగీకరించాయి. ఆంధ్రప్రదేశ్ కంపెనీ డిసెంబర్ 2021లో సుమారు 7 గిగావాట్ల సౌరశక్తిని కొనుగోలు చేసేందుకు అంగీకరించింది.

లంచం వివరాలను ట్రాక్ చేయడానికి లంచం కరెన్సీకి సెట్ చేశారు. యూఎస్ న్యాయ శాఖ ప్రకారం ఈ వివరాలను ట్రాక్ చేసేందుకు సాగర్ అదానీ తన సెల్‌ఫోన్‌లో "లంచం మనీని " సెట్ చేశాడు. ఇందులో లంచం మొత్తం, విక్రయించాల్సిన సోలార్ ఎనర్జీతోపాటు ఏ రాష్ట్ర అధికారులకు లంచం ఇచ్చారనే వివరాలూ ఉంచారు.

ఒక్కో మెగావాట్ విద్యుత్ విక్రయానికి ఇచ్చిన లంచం ఫిక్స్ అయినట్టు లంచం నోట్ ద్వారా సమాచారం. లంచం తీసుకున్న ప్రభుత్వ అధికారుల సంక్షిప్త హెూదా , రాష్ట్రంలోని అధికారుల మధ్య పంపిణీ చేసిన మొత్తం లంచం గురించిన సమాచారం కూడా అందుబాటులో ఉంది.

చార్జిషీట్ ప్రకారం లంచం ఇచ్చే పద్ధతిని నిర్ణయించడానికి పీపీటీ అనే టీం ఏర్పడింది. 25 ఏప్రిల్, 2022న, గౌతమ్ అదానీ, వినీత్ జైన్, రంజిత్ గుప్తా , సహ-కుట్రదారు-2 లంచాల ప్రణాళికపై చర్చించడానికి న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఇందుకోసం అమెరికా కంపెనీ తరపున ఇండియన్ ఎనర్జీ కంపెనీ లంచం ఇచ్చినట్టు చూపించే పత్రాన్ని జైన్ తన మొబైల్ నుంచి చిత్రీకరించాడు.

ఇండియన్ ఎనర్జీ కంపెనీ రూ.638 కోట్లు లంచం ఇచ్చింది. ఇందులో అమెరికా కంపెనీ తన వాటాను ఇండియన్ ఎనర్జీ కంపెనీకి చెల్లించాల్సి వచ్చింది. దాదాపు ఏప్రిల్ 29, 2022న, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోగల గ్రూప్ కార్పొరేట్ కార్యాలయంలో గౌతమ్ అదానీ, సాగర్ అదానీ , వినీత్ జైన్‌లను రూపేష్ అగర్వాల్‌లు కో-కాన్స్పిరేటర్-1 కలిశారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ


issued a press release quoting GAUTAM S. ADANI, who touted the signing of "the world's largest PPA with SECI."

52. During and in furtherance of the Bribery Scheme, the defendant SAGAR R. ADANI used his cellular phone to track specific details of the bribes offered and promised to government officials (the "Bribe Notes"). The Bribe Notes identified: (i) the state or region for which government officials had been offered a bribe; (ii) the total amount of the offered bribe; and (iii) the approximate amount of solar power the state or region would agree to purchase in exchange for the bribe. In most instances, the Bribe Notes also identified the per megawatt rate for the total bribe amount offered, the abbreviated titles of the government officials who would receive the bribes, and/or the allocation of the total bribe amount among government officials within each state and region.

ii. CYRIL CABANES, SAURABH AGARWAL and DEEPAK MALHOTRA Learn of the Bribery Scheme

లంచాల ప్రణాళికపై వివరంగా చర్చించారు. సిరిల్ కాబనేస్, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్‌లు కో-కాన్స్పిరేటర్-1 తర్వాత యూఎస్ ఇష్యుయర్ కంపెనీ భారతీయ ఇంధన సంస్థ చెల్లించిన లేదా దాని తరపున చెల్లిస్తానని వాగ్దానం చేసిన లంచంలో కొంత భాగాన్ని ఎలా చెల్లించాలనే దానిపై ఒక ప్రణాళిక రూపొందించారు.


ఇది కాకుండా, ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వడానికి గౌతమ్ అదానీ వ్యక్తిగతంగా పనిచేసినట్టు అమెరికన్ నివేదిక నుంచి సమాచారం అందుతోంది. అలాగే, లంచం ఇచ్చే పద్ధతిని నిర్ణయించడానికి, రూపేష్ అగర్వాల్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (పీపీటీ) , ఎక్సెల్ షీట్ ఉపయోగించి అనేక విశ్లేషణలను సిద్ధం చేశారు. తమను తాము రక్షించుకోవడానికి అంతర్గత విచారణ నిర్వహించారు. అంతా పక్కా ప్లాన్‌ను సెట్ చేశారు.

మార్చి 17, 2022న, అమెరికన్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ), 2018 నుంచి అందుకున్న కాంట్రాక్టులు, టెండర్లు, ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ) కింద చేసిన ఫిర్యాదులు , వాటి విచారణపై అమెరికన్ జారీదారు నుంచి సమాచారాన్ని కోరింది. ఎఫ్‌సీపీఏ చట్టం ప్రకారం అంతర్జాతీయ వ్యాపారంలో లంచాలు తీసుకోవడం లేదా ఇవ్వడం నిషేధం.

మార్చి 25, 2022న, మొదటి సహ-కుట్రదారు ఎలక్ట్రానిక్ సందేశాన్ని పంపడం ద్వారా ఈ ఎస్ఈసీ నోటీస్ గురించి సిరిల్ కాబనేస్, సౌరభ్ అగర్వాల్ , దీపక్ మల్హోత్రాలను అప్రమత్తం చేశారు.

ఆ తర్వాతే ప్రభుత్వ విచారణను ప్రభావితం చేసేందుకు వీరంతా అంగీకరించారని ఆరోపించారు. ఇందుకోసం సమాచారాన్ని, పత్రాలను దాచిపెట్టి ప్రభుత్వ సంస్థలకు తప్పుడు సమాచారం అందించాలని ప్లాన్ చేశారు. ఆగష్టు 2022లో, అతను తన స్వంత కంపెనీలో అంతర్గత విచారణను నిర్వహించడానికి 'అమెరికన్ జారీచేసే' డైరెక్టర్ల బోర్డుని ఒప్పించాడు. నిజానికి విచారణ ముసుగులో తమను తాము రక్షించుకోవాలనుకున్నారు.

సెప్టెంబర్ 30, 2022న, లంచం చెల్లింపులపై గౌతమ్ అదానీకి సంబంధించిన ఒప్పందాన్ని దాచడానికి సిరిల్ క్యాబేన్స్, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా ,రూపేష్ అగర్వాల్ సహ-కుట్రదారు-1 అంగీకరించారు. ఈ ఐదుగురు వ్యక్తులు మార్చి-జులై 2023లో న్యూయార్క్‌లోని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ), జస్టిస్ డిపార్ట్‌మెంట్ ,ఎస్ఈసీ అధికారులను కలిశారు. ఈ సమయంలో వారు లంచం గురించి వచ్చిన ప్రస్తావనను.. తమ ప్రమేయాన్ని ఉద్దేశపూర్వకంగా ఖండించారు..


including via electronic messaging, some of which communications occurred while CABANES, SAURABH AGARWAL and Co-Conspirator #1 were in the United States.

63. When communicating about the Bribery Scheme, the defendants CYRIL CABANES, SAURABH AGARWAL, DEEPAK MALHOTRA, RUPESH AGARWAL and Co-Conspirator #1 often referred to the defendants GAUTAM S. ADANI and VNEET S. JAAIN by code names. Specifically, among other things, CABANES, SAURABH AGARWAL, MALHOTRA, RUPESH AGARWAL and Co-Conspirator #1 referred to GAUTAM S. ADANI as "SAG," "Mr[.] A," "Numero uno" and "the big man," and referred to JAAIN as "V," "snake" and "Numero uno minus one."

64. On or about June 14, 2022, the defendants GAUTAM S. ADANI, SAGAR R. ADANI and VNEET S. JAAIN met with the defendant RUPESH AGARWAL and Co-Conspirator #1 at the Conglomerate's corporate office in Ahmedabad, Gujarat, India. Prior to

కోర్టులో దాఖలు చేసిన పత్రాల ప్రకారం, 2020 , 2024 మధ్య, గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్ లంచం ఇవ్వడానికి ప్లాన్ చేశారు. డాలర్లలో నిధులు సేకరించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు.



దీని కోసం, అతను ఇండియన్ ఎనర్జీ కంపెనీ, దాని అనుబంధ సంస్థల ఆర్థిక లావాదేవీలను ఆమోదించాడు. ఇందులో, డాలర్లు రెండు విధాలుగా సేకరించబడ్డాయి. అమెరికన్ పెట్టుబడిదారులు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి డాలర్లలో రుణాలు తీసుకున్నారు. రూల్-144ఏ బాండ్లను సెక్యూరిటీస్ చట్టం, 1933 కింద జారీ చేశారు, వీటిని అమెరికా , ఇతర ప్రదేశాలలో విక్రయించారు.

యూఎస్ డాక్యుమెంట్‌లో, అదానీ లావాదేవీ యొక్క నష్టాలను, భారతీయ కంపెనీ యొక్క లంచాల ప్రణాళిక గురించి పెట్టుబడిదారులకు , రుణదాతలకు తెలియజేయలేదని ఆరోపించారు.

గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్ కంపెనీకి నిధుల సమీకరణపై పూర్తి నియంత్రణ కలిగి ఉన్నారు. అక్టోబర్ 10, 2020 నాటికి, ఇండియన్ ఎనర్జీ కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఇది 'మేనేజ్‌మెంట్ కమిటీ'ని పునర్నిర్మించడం , కొత్త అధికారాలను జోడించడం గురించి మాట్లాడింది.

దీని తరువాత, గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌లతో కూడిన నలుగురు సభ్యుల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి బ్యాంకులు , ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిధులు సేకరించడం, అనుబంధ సంస్థలలో పెట్టుబడి పెట్టడం , సెక్యూరిటీలను జారీ చేయడం వంటి అధికారాలు ఇవ్వబడ్డాయి.

2020 నుంచి 2023 వరకు, గౌతమ్ అదానీ , సాగర్ అదానీ చాలాసార్లు అమెరికాను సందర్శించారు. అతను పెట్టుబడిదారులను , భాగస్వాములు అయ్యే వ్యక్తులను ఎక్కడ కలుసుకున్నాడు. అదనంగా, వారు యూఎస్. ప్రభుత్వ పరిశోధనలకు తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు ఇవ్వడానికి ప్రజలను సిద్ధం చేశారు లేదా బలవంతం చేశారు. 11. ఎఫ్‌బీఐ అదానీ మేనల్లుడిని విచారించింది, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుంది, మార్చి 17, 2023న ఎఫ్‌బీఐ ప్రత్యేక ఏజెంట్లు సెర్చ్ వారెంట్ ఆధారంగా గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని విచారించారు. అనంతరం సాగర్‌కు చెందిన ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఎఫ్‌బీఐ సెర్చ్ వారెంట్ కాపీని సాగర్‌కి ఇచ్చి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

ఈ విచారణ ఎఫ్‌సీపీఏ, సెక్యూరిటీ మోసం, వైర్ ఫ్రాడ్‌కు సంబంధించి జరిగింది. ఇందులో, భారతీయ అధికారికి లంచం ఇవ్వడం లేదా వ్యాపార లాభానికి బదులుగా ఏదైనా లావాదేవీ చేయడం గురించి ప్రస్తావించబడింది.

సాగర్ అదానీ విచారణ కోసం సీబీఐ ఇచ్చిన సెర్చ్ వారెంట్ పత్రాలు , కాపీలు. ఒక రోజు తర్వాత, మార్చి 18న, గౌతమ్ అదానీ పత్రాలను నాకు ఈ-మెయిల్ చేసాను.

12. క్లెయిమ్-ఎన్ఎస్ఈ, బీఎస్ఈకి అదానీ అబద్ధం చెప్పారు. చార్జిషీట్ ప్రకారం, ఒక మీడియా సంస్థ మార్చి 15, 2024న ఒక నివేదికను ప్రచురించింది. ఈ నివేదిక గౌతమ్ అదానీ, అతని కంపెనీపై లంచం కేసులో అమెరికా ప్రభుత్వం చేస్తున్న విచారణకు సంబంధించింది.అదానీ, అతని కంపెనీ తమ స్వలాభం కోసం లంచం ఇచ్చాయని ఈ నివేదిక పేర్కొంది. అలాగే నివేదికలో విచారణకు సంబంధించి తనకు లేదా తన కంపెనీకి ఎటువంటి సమాచారం లేదని అదానీ ఒక ప్రకటన ఇచ్చారు. వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. కాగా సాగర్ అదానీని ఎఫ్‌బీఐ విచారించింది. సెర్చ్ వారెంట్ ఇవ్వడంతోపాటు పరికరాన్ని కూడా స్వాధీనం చేసుకుంది.

మార్చి 17, 2024న, 'ఇండియన్ గ్రూప్'కి చెందిన వ్యక్తి ఆర్థిక సంస్థకు చెందిన వ్యక్తికి మెయిల్ చేశారు. అదే విధంగా మీడియా నివేదికలో పేర్కొన్నది నిరాధారమైనది, వాస్తవమైనది అని చెప్పాడు. ఈ విషయాలు ఆర్థిక సంస్థతో అనుబంధించబడిన డజన్ల కొద్దీ పెట్టుబడిదారులకు మెయిల్ చేయబడ్డాయి.

మార్చి 19, 2024న, ఒక వ్యక్తి 3 వేర్వేరు ఆర్థిక సంస్థలకు మెయిల్ పంపారు. ఈ మెయిల్ ఇంతకు ముందు 'ఇండియన్ ఎనర్జీ కంపెనీ' ద్వారా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) లకు పంపబడింది. అమెరికా 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్' ఆరోపణలకు సంబంధించి 'ఇండియన్ ఎనర్జీ కంపెనీ'కి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని కూడా తప్పుడు సమాచారం అందించారు. అయితే, ఇండియన్ ఎనర్జీ కంపెనీ, ఇండియన్ గ్రూప్‌లకు అమెరికా అవినీతి నిరోధక చట్టం, కొనసాగుతున్న దర్యాప్తు గురించి తెలిసిందే.

13. కంపెనీ వార్షిక నివేదికలో అవినీతిపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని పునరుద్ఘాటించారు. చార్జిషీట్ ప్రకారం, 2021 నుండి 2023 వరకు, ఇండియన్ ఎనర్జీ కంపెనీ ప్రతి సంవత్సరం తన వార్షిక నివేదికను పంచుకుంటుంది. ఇందులో, లంచం, అవినీతికి సంబంధించి కంపెనీ తన 'జీరో టాలరెన్స్'ని పునరుద్ఘాటించింది. ఈ విధానాన్ని గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌తో సహా గ్రూప్‌లోని ఇతర సభ్యులు సమీక్షించారు.జులై 2024లో కూడా, సంస్థ తన అంతర్గత నివేదికలో సంస్థ అవినీతి నిరోధక విధానానికి సంబంధించి 'జీరో టాలరెన్స్' గురించి మాట్లాడింది. ప్రభుత్వ ప్రాజెక్టుల్లో లంచం, అవినీతికి సంబంధించి 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తున్నామని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. " లంచాలు, కిక్‌బ్యాక్‌లు, మోసాలలో మేము ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూనే ఉంటాము. మా ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి లంచం తీసుకోవడానికైనా నిరాకరిస్తారు" అని పేర్కొంది.

కోడ్‌నేమ్స్



4. వినీత్ కోడ్‌నేమ్ 'స్నేక్', అదానీ 'ది బిగ్ మ్యాన్' పిలిచేవారు. చార్జిషీట్ ప్రకారం, ఇతర నిందితులు లంచాల గురించి మాట్లాడేటప్పుడు గౌతమ్ అదానీ , వినీత్ జైన్‌లను కోడ్‌వర్డ్‌లలో సంబోధించేవారు. గౌతమ్ అదానీ సంకేత నామాలు ఎస్ఏజీ, మిస్టర్ ఏ, న్యూమరో, యూనో ది బిగ్ మ్యాన్, వినీత్ జైన్‌కి 'వి', 'స్నేక్' 'న్యూమెరో యునో మైనస్ వన్' అనే సంకేతనామం పెట్టారు.



మార్చి 29, 2022న, రంజీత్ గుప్తా దీపక్ మల్హోత్రాకు కూడా అలాంటి సందేశాన్ని పంపారు, దానిని అతను క్యాబేన్స్ , సౌరభ్ అగర్వాల్‌లకు పంపాడు. సౌరభ్ అగర్వాల్ ప్రతిస్పందనగా, 'మేము ఎఫ్‌సీపీఏ గురించి మేనేజ్‌మెంట్‌కి చెప్పాలి' అని రాశారు.



తొలగించిన సందేశాలు-ఈమెయిల్‌లు, దాచిన పత్రాలు-పీపీటీ చార్జిషీట్ ప్రకారం, 2022 నుంచి ఇప్పటి వరకు, సిరిల్ క్యాబేన్స్, సౌరభ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా, రూపేష్ అగర్వాల్, సహ-కుట్రదారు-1 అనేక ఆధారాలు, పత్రాలు, పవర్ పాయింట్ విశ్లేషణను స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రానిక్ సమాచారాన్ని నాశనం చేసినా లేక గోప్యంగా దాచిన కమ్యూనికేషన్లు. ఇలా పలు వాటిపై ఆరా తీసింది.



జూన్ 2022లో, సౌరభ్ అగర్వాల్ , క్యాబేన్స్ కొన్ని ఎలక్ట్రానిక్ సందేశాలను తొలగించారు, అందులో కెనడియన్ పెట్టుబడిదారుడికి లంచం గురించిన సమాచారం వెలుగులోకి వచ్చింది. ఇపుడు ఇది హాట్ టాపిక్‌గా మారింది.



ఆగస్టు 2022లో, కో-కాన్స్పిరేటర్-1 లంచం కేసుకు సంబంధించిన సమాచారాన్ని కలిగి ఉన్న ఇమెయిల్‌లు, ఎలక్ట్రానిక్ సందేశాలు, పవర్ పాయింట్ విశ్లేషణలను నాశనం చేయడంపై దీపక్ మల్హోత్రా , రూపేష్ అగర్వాల్‌లతో మాట్లాడాడు.



పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరగడంపై నివేదిక ఇవ్వండి

- సిఎక్యూఎంకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరగడంపై నివేదిక ఇవ్వాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్(సిఎక్యూఎం)ను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఈ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధం పెరిగిందని సిఎక్యూఎం వద్ద స్పష్టమైన సమాచారం ఉందని ప్రముఖ దిన పత్రిక వెల్లడించింది. అలాగే, ఉపగ్రహాల నిఘా లేని సమయంలో రైతులు వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారని సిఎక్యూఎం డాక్యుమెంట్లలో ఉందని పత్రిక పేర్కొంది. ఉపగ్రహాల నిఘా సమచారం లేని రైతులు సాయంత్రం 4 గంటల తరువాత వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారని తెలిపింది. సాయంత్రం 4 గంటల తరువాత ప్రభుత అధికారుల తనిఖీ ఉండదు. ఈ వార్తకు సంబంధించిన ధ్రువపత్రాలను కూడ పత్రిక ప్రచురించింది. దీనిపై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. పంట వ్యర్థాల దగ్ధం పెరగడంపై సోమవారం లోపు నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిఎక్యూఎం గత రెండేళ్ల నుంచి వ్యర్థాల దగ్ధంలో 'గణనీయమైన తగ్గింపు' ఉందని సుప్రీంకోర్టుకు తెలియచేస్తోంది. ఉత్తర భారతంలో ముఖ్యంగా దేశరాజధానిలో వాయుకాలుష్యంపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే.

అలాగే శుక్రవారం విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఢిల్లీలోకి ట్రక్కుల ప్రవేశంపై నిషేధం అమలుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నిషేధం సక్రమంగా అమలు కావడం లేదంటూ, నగర ప్రవేశ కేంద్రాల వద్ద ఈ నిషేధం అమలును పరిశీలించడానికి 13 మంది న్యాయవాదులను కోర్టు కమిషనర్లుగా నియమించింది. అలాగే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 కొనసాగింపుపై సోమవారం నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు ప్రకటించింది.

బీరుట్, గాజాల్లో కొనసాగుతున్న దాడులు

- గాజాలో ఐదుగురు, బీరుట్‌లో ఐదుగురు పారా మెడికల్ సిబ్బంది మృతి
- గాజాలో మానవతా సహాయక సిబ్బంది మరణాలు అధికం



గాజా, బీరుట్ : లెబనాన్, గాజాలపై ఇజ్రాయిల్ దాడులు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతునే వున్నాయి. తాజాగా దక్షిణ లెబనాన్‌లోని జెజిన్ జిల్లాలో ఖాత్రానిలో జరిగిన దాడుల్లో ఐదుగురు పారా మెడికల్ సిబ్బంది మరణించారు. మరోవైపు ఆర్మీ దిగ్బంధంలో వున్న ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మరోసారి దాడి జరిగింది. ఇంధన కొరత చాలా తీవ్రంగా వుందని, గాజాలోకి ఇంధనం రానివ్వకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోందని గాజా ఆరోగ్య శాఖ అధికారులు విమర్శిస్తున్నారు. ఇంధన నిల్వలు సరిపడా లేకపోవడంతో రాబోయే 48గంటల్లో గాజాలోని అన్ని ఆస్పత్రులు సేవలను నిలిపివేయడమో లేదా తగ్గించడమో చేయాల్సి వుంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై ఐసిసి అరెస్టు వారంటు జారీ చేయడాన్ని పాలస్తీనా స్వాగతించింది. ఈ చర్య వల్ల అంతర్జాతీయ చట్టం పట్ల ఆశాభావం పునరుద్ధరింబడుతుందని వ్యాఖ్యానించింది. సెంట్రల్, ఉత్తర గాజాల్లో బాంబుల మోత వినిపిస్తూనే వుంది. గాజా నగరమైన రఫాకు సమీపంలో ఐదుగురు మరణించారు. గాజాకు పశ్చిమంగా అల్ షిఫా వీధిలో వరుసగా చోటు చేసుకున్న బాంబు దాడుల్లో ముగ్గురు మరణించారు. ఖాన్ యూనిస్‌కు సమీపంలోని ఖుజా పట్టణంలో యుద్ధ విమానాలు జరిపిన దాడిలో ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు గాజా దాడుల్లో 44,056మంది మరణించగా, 1,04,286మంది గాయపడ్డారు. లెబనాన్‌లో 3,583మంది మరణించగా, 15,244మంది గాయపడ్డారు.

ఈ ఏడాది రికార్డు స్థాయిలో సహాయక సిబ్బంది మరణించారని మానవతా సహాయ కార్యకలాపాల కార్యాలయం (ఒసిహెచ్ఎ) తెలిపింది. గాజాలోనే ఈ మృతుల సంఖ్య అధికంగా వుందని కూడా పేర్కొంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 281మంది మరణించారని ఎయిడ్ వర్కర్ సెక్యూరిటీ డేటాబేస్ (ఎడబ్ల్యుఎస్‌డి) తెలిపింది. గత 27ఏళ్ళ కాలంలో ఇంతమంది చనిపోవడం ఇదేనని పేర్కొంది. మొత్తంగా గాజాలో ఇప్పటివరు 320మంది మానవతా సిబ్బంది మరణించారు. వీరిలో చాలామంది విధి నిర్వహణలో వుండగానే చనిపోయారు. గాజా, సూడాన్, లెబనాన్, ఉక్రెయిన్ వంటి ప్రాంతాల్లో వీరు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వరిస్తున్నారని ఒసిహెచ్ఎ ప్రతినిధి జేన్స్ లార్కె తెలిపారు.

నెతన్యాహుకు అరెస్టు వారంట్లపై మిశ్రమ స్పందన

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్‌గాలంట్‌లకు అరెస్టు వారంట్లు జారీ చేయడంపై ప్రపంచ నేతలు మిశ్రమ స్పందనలు వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్, దాని మిత్రపక్షాలు ఈ చర్యను తీవ్రంగా నిరసించాయి. కాగా దారుణమైన చర్యగా అమెరికా వ్యాఖ్యానించింది. ఈ మేరకు బైడెన్ ఒక ప్రకటన చేశారు. ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఎలాంటి తేడా లేకుండా ఇరువురు నేతలకు వారంట్లు జారీ చేసినా తాము మాత్రం ఇజ్రాయిల్‌ను సమర్ధిస్తామని బైడెన్ చెప్పారు. అర్జెంటైనా కూడా ఈ చర్యతో విభేదించింది. ఆత్మ రక్షణ హక్కును విస్మరిస్తోందని పేర్కొంది. ఇదేమీ రాజకీయ నిర్ణయం కాదని కట్టుబడి వుండాల్సిన అవసరం లేదని యురోపియన్ యూనియన్ వ్యాఖ్యానించింది. మరోవైపు పాలస్తీనా అథారిటీ ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. అంతర్జాతీయ చట్టం, సంస్థల పట్ల ఆశాభావాన్ని, విశ్వాసాన్ని ఈ నిర్ణయం కలగచేస్తోందని పేర్కొంది. తాజా నిర్ణయంతో నెతన్యాహూ ఇప్పుడు అధికారికంగా వాంటెడ్ వ్యక్తి అయ్యాడని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వ్యాఖ్యానించింది.

ఐసిసికి చెందిన స్వతంత్ర, నిష్పాక్షిక న్యాయమూర్తుల ఎదుట నెతన్యాహు విచారణ చేపట్టే వరకు ఐసిసి సభ్య దేశాలు, అంతర్జాతీయ సమాజం ఆగరాదని కోరింది. ఈ రూలింగ్‌ను గౌరవిస్తానని స్పెయిన్ వ్యాఖ్యానించింది. స్వీడన్, ఇయులు స్పందిస్తూ కోర్టు స్వాతంత్ర్యం, సమగ్రతలను పరిరక్షిస్తామని పేర్కొన్నాయి. ఐసిసి పనితీరుకు తాము పూర్తిగా మద్దతిస్తామని బెల్జియం ప్రకటించింది.

విదేశీ శక్తులను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోంది

- బీజేపీ అధ్యక్షులు నడ్డా ఆరోపణ



న్యూఢిల్లీ : దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న విదేశీ శక్తులను కాంగ్రెస్ ప్రోత్సహిస్తుందని బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా శుక్రవారం ఆరోపించారు. మణిపూర్ ప్రస్తుత పరిస్థితిపై జోక్యం చేసుకోవాలని, ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాసిన లేఖపై స్పందిస్తూ నడ్డా ఈ ఆరోపణలు చేశారు. '90 దశకంలో కాంగ్రెస్ అధికారం చెలాయిం చినప్పుడు, తరువాత యుపిఎ హయాంలోనూ ఇలాంటి సంఘటనలు జరినప్పుడు మీ పార్టీ, మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను మీరు మర్చిపోయినట్లు ఉన్నారు' అని జెడ్డా తెలిపారు. మణిపూర్‌లో 2013లో 20 శాతంగా ఉన్న బహు ముఖ పేదరికంతో బాధపడుతున్న వారి సంఖ్యను 2022 నాటికి కేవలం 5 శాతానికి తగ్గించామని జెడ్డా గొప్పలు చెప్పారు. ఈ విషయాన్ని మర్చిపోయిన కాంగ్రెస్ తన పార్టీ మైలేజీని పెంచుకోవడానికి దుర్మార్గపు ఎజెండాలను ఉపయోగించుకోవాలని చూస్తోందని నడ్డా ఆరోపించారు. విదేశీ ఉగ్రవాదుల అక్రమ వలసను కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధం చేసిందని, అప్పుడు హోం మంత్రి గా ఉన్న చిదంబరం ఉగ్రవాదులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని నడ్డా ఆరోపించారు.

టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్ నోటిపై

న్యూఢిల్లీ : టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్‌ను కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసింది. భారతీయ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్స్ సంస్థలు, సేవలకు రక్షణగానూ, భద్రతాపరమైన సంఘటనలను నివేదించడానికి, అదేవిధంగా బహిర్గతం చేయడానికి సంస్థలకు ఖచ్చితమై సమయవ్యవధితో పాటు మరిన్ని అంశాలతో ఈ రూల్స్‌ను తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ రూల్స్ భద్రతా చర్యలతో పాటు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, చర్యలు, శిక్షణ, నెట్‌వర్క్ టెస్టింగ్, రిస్క్ అసెస్‌మెంట్ వంటి అంశాలతో పొందుపర్చి ఉన్నాయని కేంద్రం తెలిపింది. టెలికాం సంస్థలు కూడా ఈ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అలాగే ఈ నిబంధనల ప్రకారం టెలికాం సంస్థల నుంచి ట్రాఫిక్ డేటా, ఇతర డేటా (మెసేజ్‌ల సారాంశం కాకుండా)లను కోరే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదా దాని అధికారిక సంస్థలకు ఉంటుంది. అలాగే టెలికాం సంస్థలు ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాయి. ఈ నిబంధల ప్రకారం టెలికాం సంస్థలు ఒక చీఫ్ టెలికమ్యూనికేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది. భద్రతాపరమైన సంఘటనలపై ఆరు గంటల్లోపు కేంద్రానికి ప్రాథమిక సమాచారం ఇవాల్సి ఉంటుంది. ఈ తరువాత 24 గంటల్లో ఈ సంఘటనతో ప్రభావితమైన వినియోగదారుల సంఖ్య, భౌగోళిక ప్రాంతం, ఈ సంఘటనను ఎదుర్కొవడానికి తీసుకున్న చర్యలు వంటి అంశాలతో నివేదిక ఇవ్వాల్సి టుంది.



ఇది కపటత్వమే..

- జేసీబీ సాహితీ బహుమతిపై రచయితల మండిపాటు
- వందమందికి పైగా రచయితల బహిరంగ లేఖ

న్యూఢిల్లీ : జేసీబీ ఏర్పాటు చేసిన సాహితీ బహుమతిని 'కపటత్వం'గా విమర్శిస్తూ వందమందికి పైగా రచయితలు, అనువాదకులు, ప్రచురణకర్తలు బహిరంగ లేఖ రాశారు. దీనికి నిధులు అందిస్తున్న బ్రిటిష్ బుల్డోజర్ తయారీ కంపెనీ జేసీబీ భారత్, పాలస్తీనాల వ్యాప్తంగా ఇండ్ల విధ్వంసంలో ప్రధాన పాత్ర పోషించిందని వారు విమర్శించారు. వివిధ రాష్ట్రాల్లో ముస్లింల దుకాణాలు, ఇండ్లు, ఆరాధనా స్థలాలను ధ్వంసం చేయడానికి ఒక పద్ధతి ప్రకారం జేసీబీ బుల్డోజర్లను బీజేపీ ప్రభుత్వం ఉపయోగిస్తోందని వారు పేర్కొన్నారు. బుల్డోజర్ న్యాయం పేరుతో దీన్ని సాగిస్తున్నారన్నారు. జేసీబీ సాహితీ బహుమతిని ప్రకటించడానికి రెండు రోజులు ముందుగా ఈ లేఖ విడుదల చేశారు. రచయిత, విమర్శకుడు కె.సచ్చిదానందన్, కవి, ప్రచురణకర్త అసద్ జైదీ, కవి, నవలా రచయిత మీనా కందస్వామి ప్రభృతులు ఈ బహిరంగ లేఖపై సంతకాలు చేశారు. మైనారిటీల పట్ల విద్వేషాన్ని చూపించే కార్యకలాపాలకు చిహ్నంగా మారిన జేసీబీ తన సాహితీ బహుమతితో చట్టబద్ధతను పొందడానికి ప్రయత్నిస్తోందని రచయిత, జర్నలిస్టు జియా ఉస్ సల్మాన్ విమర్శించారు. బ్రిటీష్ నిర్మాణ సామాగ్రి తయారీదారైన జేసీబీకి అనుబంధ సంస్థగా జేసీబీ (ఇండియా) వుంది. బ్రిటీష్ కన్జర్వేటివ్ పార్టీకి అత్యధికంగా విరాళాలు అందించే సంస్థల్లో జేసీబీ ఒకటి. భారతదేశంలో మితవాద హిందూ ఆధిపత్య ప్రాజెక్టుల్లో జేసీబీ పరికరాలను ఉపయోగించడం ఈ సందర్భంగా ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించదని ఆ లేఖ పేర్కొంది. జేసీబీ ఏజెంట్‌కు, ఇజ్రాయిల్ రక్షణ శాఖకు మధ్య కుదిరిన కాంట్రాక్టులో భాగంగా ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ఇండ్ల కూల్చివేతలో కూడా జేసీబీ బుల్డోజర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆ లేఖ పేర్కొంది. అట్టడుగున గల, వైవిధ్యమైన రచయితలను లక్ష్యంగా చేసుకుని జేసీబీ ఈ సాహితీ బహుమతిని సృష్టించిందని ఆ లేఖ విమర్శించింది. ఇలాంటి బహుమతులు అందచేసినంత మాత్రాన జేసీబీ తన నెత్తుటి చేతులను తుడుచుకోలేదని, రచయితలుగా తాము దీన్ని ఖండిస్తున్నామని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతదేశపు సాహిత్య బహుమతితో దీన్ని కలిపి చూడడం సరికాదని వ్యాఖ్యానించారు.

త్వరలో కాంగ్రెస్‌లోకి చేరికలుంటాయి

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు వెలుడిన నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ స్పందించారు. కాంగ్రెస్‌లోకి త్వరలో చేరికలుంటాయని తనను కలిసి విలేకర్లతో చెప్పారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌కు అత్యంత సన్నిహితగా ఉన్న ఎమ్మెల్యేలు సైతం తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. పార్టీ ఫిరాయింపులను తొలుత ప్రోత్సహించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు.

బిజినెస్

సెన్సెక్స్ 2వేల పాయింట్ల ర్యాలీ

ముంబయి : ఎన్నో రోజులుగా నష్టాలను ఎదుర్కొంటున్న దేశీయ స్టాక్ మార్కెట్లకు భారీ ఉపశమనం లభించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో శుక్రవారం పరుగులు పెట్టాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఓ దశలో 2 వేల పాయింట్లకు పైగా పెరగ్గా.. చివరకు సెన్సెక్స్ 1,961 పాయింట్ల లాభంతో 79,117కు చేరింది. నిఫ్టీ సైతం 557 పాయింట్లు లాభపడి 23,907.25 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజెషన్ దాదాపు రూ.7 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. లంచాల ఆరోపణలతో తీవ్ర నష్టాలను చవి చూసిన అదానీ గ్రూపు కంపెనీల షేర్లు వారాంతంలో మిశ్రమంగా నమోదయ్యాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మర్ స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. మిగితా స్టాక్స్ కొంత రికవరీ అయ్యాయి.

ఓలా ఎలక్ట్రిక్‌లో 500 ఉద్యోగులపై వేటు

బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహన కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ వందలాది మంది ఉద్యోగులను రోడ్డున పడేయనుంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. లాభాలు పెంచుకోవడం, పొదుపు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

సన్‌ఫీస్ట్ ఫాంటాస్టిక్ బ్రాండ్ అంబాసీడర్‌గా శ్రీలీలా

హైదరాబాద్ : ఐటిసి సన్‌ఫీస్ట్ ఫాంటస్టిక్ తన కొత్త 4డి కోటెడ్ వాఫర్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. దీని ప్రచారకర్తలుగా నటీ శ్రీలీలా, ఐకాన్ సిద్ధాంత్ చతుర్వేదిని నియమించుకున్నట్లు పేర్కొంది. కోటెడ్ వాఫర్ స్నాకింగ్ అనుభవాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లడానికి ప్రత్యేకంగా 4డి కోటెడ్ వాఫర్‌ను రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. కరకరలాడే వాఫర్, మృదువైన కారామెల్, అధిక పాలతో కూడిన చాకో, వేయించిన వేరుశెనగలు ఇందులో ఉంటాయని పేర్కొంది.

హైదరాబాద్ నివాస అమ్మకాల్లో 20 శాతం వృద్ధి : నైట్ ఫ్రాంక్

హైదరాబాద్ : ఈ ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్‌లో నివాస అమ్మకాల రిజిస్ట్రేషన్ల విలువ పరంగా 14 శాతం శాతం పెరిగి రూ.3,617 కోట్లుగా నమోదయ్యాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా తెలిపింది. 2023 ఇదే నెలలో రూ.3,175 కోట్లుగా ఉందని పేర్కొంది. యూనిట్ల పరంగా గడిచిన అక్టోబర్‌లో 2 శాతం పెరిగి 5,894 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. గతేడాది ఇదే నెలలో 5,799 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 మధ్య హైదరాబాద్, మెడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని అమ్మకాలను పరిధిలోకి తీసుకుని ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. ఏడాదికేడాదితో పోల్చితే రూ.50 లక్షల లోపు విలువ చేసే నివాస అమ్మకాలు 9 శాతం తగ్గి 3,482 యూనిట్లుగా.. విలువ పరంగా 2 శాతం పెరిగి రూ.2,137 కోట్లుగా నమోదయ్యాయి. రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి లోపు విక్రయాలు 17 శాతం పెరిగి 1,601 యూనిట్లుగా ఉన్నాయి. ఇవి విలువ పరంగా 31 శాతం పెరిగి రూ.983 కోట్లుగా నమోదయ్యాయి. రూ.1 కోటి పైబడిన యూనిట్ల అమ్మకాలు ఏకంగా 36 శాతం పెరిగి 811 యూనిట్లుగా.. విలువ పరంగా 52 శాతం పెరిగి రూ.497 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

రూ.10వేల కోట్ల అమ్మకాలు లక్ష్యం

- సిగ్నేచర్ గ్లోబల్ చైర్మెన్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.10,000 కోట్ల అమ్మకాలను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రియల్ ఎస్టేట్ సంస్థ సిగ్నేచర్ గ్లోబల్ చైర్మెన్ ప్రదీప్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రథమార్థంలో ఇప్పటికే రూ.5,900 కోట్ల బుకింగ్స్‌ను సాధించామన్నారు. మిగితా ఆరు నెలల్లో తమ లక్ష్యాన్ని చేరాలని నిర్దేశించుకున్నామన్నారు. గతేడాది ఇదే ఏప్రిల్- సెప్టెంబర్‌లో రూ.1,860 కోట్ల అమ్మకాలు చేశామని.. ఈ ఏడాది మూడు రెట్లు పెరిగాయన్నారు. గురుగామ్ మార్కెట్‌లో భూమిని కొనుగోలు చేసే ప్రతిపాదనల్లో ఉన్నామన్నారు.

వారం రోజుల్లో సెంట్రల్ మెడిసిన్ స్టోర్లపనులు పూర్తి చేయాలి



అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్తగా ఏర్పాటు చేస్తున్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సెంటర్ల ఏర్పాటుతో ప్రతి జిల్లాకు ఒక సీఎంఎస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ దవాఖాన్లలో ఫార్మసీల బలోపేతం, ఫుడ్ సేఫ్టీ అంశాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన్ల కోసం కొనుగోలు చేసే మెడిసిన్ ఇండెంట్ దగ్గర్నుంచి, పేషెంట్‌కు చేరే వరకూ పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. దవాఖాన్లలో మెడిసిన్ లేవంటూ గతంలో వచ్చిన వార్తలపై స్పందించిన మంత్రి, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక టాస్క్‌ఫోర్స్ చొప్పున పది టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు అన్ని జిల్లాల్లోని హాస్పిటళ్లు, సీఎంఎస్‌లను తనిఖీ చేసి నివేదిక తయారు చేశారు. ఈ నివేదికలోని అంశాలను అధికారులు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ " మెడిసిన్ ఇండెంట్ దగ్గర్నుంచి, పేషెంట్‌కు చేరే వరకూ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌ను మూడు దశలుగా విభజించి, ప్రతి దశకు ఒకరిని బాధ్యులుగా నియమించాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ-ఔషధి పోర్టల్ వినియోగంపై ఫార్మసిస్టులకు వర్క్‌షాపు నిర్వహించాలి. అవసరమైన మెడిసిన్, కావాల్సిన మొత్తంతో హాస్పిటల్స్ నుంచి టీజీఎంఎస్ఐడీసీకి సకాలంలో ఇండెంట్ పెట్టాలి. మెడిసిన్ ప్రొక్యూర్ చేసిన తర్వాత, సీఎంఎస్‌లకు చేరుకుంటాయి. సీఎంఎస్‌లలో ఇప్పటికే కంప్యూటర్లు అందుబాటులో ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎంఎస్ ఇన్, అవుట్ స్టాక్ వివరాలను కచ్చితంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలి.ఎంత క్వాంటిటి మెడిసిన్ ఎవరికి ఇచ్చారో, వారి నుంచి రిసీవ్ సిగ్నేచర్లు తీసుకోవాలి. హాస్పిటల్స్‌లో ఉన్న మెడికల్ స్టోర్స్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి. రద్దీ సమయాల్లో అదనంగా స్టాఫ్‌ను ఫార్మసీకి కేటాయించాలి. ఫార్మసీలో ఏయే మెడిసిన్ అందుబాటులో ఉన్నాయో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి. జిల్లాల్లో మెడిసిన్ సప్లై మేనేజ్‌మెంట్‌కు డిప్యుటీ డీఎంహెచ్‌వోలను ఇంచార్జులుగా నియమించాలని...." మంత్రి ఆదేశించారు.

హాస్పిటల్స్, సీఎంఎస్‌లలో మెడిసిన్ స్టాక్ వివరాలను రెగ్యులర్‌గా చెక్ చేయాలనీ, మెడిసిన్ కొరత లేకుండా చూడాలన్నారు. మెడిసిన్స్, మ్యాన్‌పవర్ సహా ఇంకేవైనా ప్రభుత్వం నుంచి కావాలంటే సమకూరుస్తామనీ, అధికారుల దగ్గరనుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ బాధ్యతగా పనిచేయాలని మంత్రి సూచించారు.

ఫుడ్ సేఫ్టీపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

ఆహార నాణ్యతపై తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తప్పవని మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఈ ప్రచారంపై మంత్రి ఆరా తీశారు. 2022 నాటి డేటాతో ప్రస్తుతం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 4,366 హోటళ్లు, హాస్టళ్లు, స్ట్రీట్‌ఫుడ్ స్టాల్స్‌ను అధికారులు తనిఖీ చేశారనీ, నిబంధనలు పాటించిన 566 సంస్థలపై కేసులు బుక్ చేయడంతో పాటు, రూ.66 లక్షల జరిమానా విధించామని తెలిపారు. హోటళ్లు, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లను నియమిస్తున్నామన్నారు.నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరించడంతో పాటు, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో కొత్తగా మరో మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను మంజూరు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ నెల రోజుల్లో వాటిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం కలెక్టరేట్లలో స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర రిజర్వాయర్, కాలువల నిర్మాణాలను ఆపేయండి



- బోర్డులో తెలంగాణ వాదన
- నీటి కేటాయింపుల్లేకుండా
- ఎలా చేస్తారని ప్రశ్న
- ఏపీ వైఖరిని తప్పుబట్టిన అధికారులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తుంగభద్ర బోర్డు పరిధిలో నావళి దగ్గర కర్నాటక రిజర్వాయర్ నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నదని తెలంగాణ సాగునీటి శాఖ ఉన్నతాధికారులు వాధించారు. నీటి కేటాయింపులు లేకుండా నిర్మాణాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మార్గదర్శకాలకు విరుద్ధంగా నిర్మించాలని చూస్తే న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. శుక్రవారం కర్నాటకలోని హోస్‌పేటలో తుంగభద్ర బోర్డు సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ జి అనిల్‌కుమార్, పర్యవేక్షకులు విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా అనిల్‌కుమార్ తెలంగాణ తరపున నావళి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి సమగ్రంగా చెప్పారు. పూడిక ఉండటం మూలంగా 31 టీఎంసీలు తగ్గాయంటూ, కర్నాటక ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. స్టోరేజీతోపాటు వరద నీటిని తరలించడానికి నావళి రిజర్వాయర్ నిర్మించతలపెట్టడాన్ని ఖండించారు. దీనికి తెలంగాణ వ్యతిరేకమన్నారు. పూడిక తీయడానికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అమలుచేయాలని సూచించారు.

బచావత్ ట్రిబ్యునల్, కేడబ్ల్యూటీడీ-2 తీర్పులకు విరుద్ధంగా కర్నాటక వ్యవహరిస్తున్నదని వాధించారు. ఇదే రిజర్వాయర్‌కు సమాంతరంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలువను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నదని చెప్పారు. నీటికేటాయింపులు లేకుండా ఎలాంటి నిర్మాణాలను అనుమతించరాదని తుంగభద్ర బోర్డుకు విజ్ఞప్తి చేశారు. కేసీ కెనాల్ నుంచి కూడా నీళ్లు తీసుకుపోయే ప్రయత్నాలను అడ్డుకోవాలని సూచించారు.

జనవరి 11,12 తేదీల్లో వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్

- దేశవ్యాప్తంగా పాల్గొననున్న 3 వేల మంది యువకులు
- ఈనెల 26న హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం నుంచి భారీ ప్రదర్శన : ఎన్‌వైకేఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎఆర్ విజయారావు వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేఏడాది జనవరి 11,12 తేదీల్లో జాతీయ యువజనోత్సవం (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్), భారత క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్‌ఏఐ) సంయుక్తంగా వెల్లడించాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎన్‌వైకేఎస్ రాష్ట్ర డైరెక్టర్ ఎఆర్ విజయారావు మాట్లాడుతూ యువత భాగస్వామ్యం కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త వేదికను ప్రారంభించిందని చెప్పారు. నేషనల్ యూత్ ఫెస్టివల్ స్థానంలో వచ్చే ఏడాది వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ను ప్రారంభించనుందని వివరించారు.

జాతీయాభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్న ప్రధాని ఆలోచనలకు అనుగుణంగా దీన్ని రూపొందించారని అన్నారు. వచ్చే ఏడాది జనవరి 11, 12 తేదీల్లో జరిగే వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభిస్తారని వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న మూడు వేల మంది యువకులు పాల్గొంటారనీ, వారితో ప్రధాని ముఖాముఖిలో మాట్లాడారని చెప్పారు. వికసిత భారత్ ఛాలెంజ్ నాలుగంచెల పోటీ ఉంటుందన్నారు. ఈనెల 25 నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు అఖిల భారత డిజిటల్ క్విజ్ పోటీలతో వికసిత భారత్ ఛాలెంజ్ ప్రారంభమవుతుందని అన్నారు. 15 నుంచి 29 ఏండ్లలోపు వారు ఈ క్విజ్‌లో పాల్గొనొచ్చని సూచించారు. మూడుసార్లు ఒలింపిక్ విజేత, అర్జున, పద్మశ్రీ పురస్కారాల గ్రహీత ఎస్ ముఖేష్‌ఉమార్, అథ్లెటిక్స్ ముఖ్యకోచ్, ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఎస్ రమేష్, 2022 ఆసియా పతక విజేత నందినీ అగర్సర మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26న హైదరాబాద్‌లోని సచివాలయంలో సమీపంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్‌వైకేఎస్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. కాశ్మీర్ యూత్ ఎక్స్‌చేంజ్ కార్యక్రమాన్ని ఈనెల 25 నుంచి 30 వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్త తదితరులు పాల్గొన్నారు.

26 సమీకృత గురుకులాలు మంజూరు

ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మరో 26 యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. దసరా పండుగ సందర్భంగా మొదటి విడతలో 28 యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. య్యింది. తాజాగా రెండో విడతలో 26 యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలను మంజూరయ్యాయి. దీంతో వాటి సంఖ్య 54 అయ్యింది. ఇప్పుడు బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జునసాగర్, తాండూర్, మక్తల్, రామగుండం, నారాయణపేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవెళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల్, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల విద్యాలయాలను మంజూరు చేశామని తెలిపారు.

కొత్తగా 13 నర్సింగ్ కాలేజీల పరిపాలన అనుమతులు

రాష్ట్రంలో కొత్తగా 13 నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు వైద్యారోగ్యశాఖ పరిపానపరమైన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భూగర్భ జలవనరుల శాఖ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 25న ధ్రువపత్రాల పరిశీలన

టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో ప్రకటించిన వివిధ గెజిటెడ్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 25న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులకు మూడో విడతలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. అందులో పొందుపరిచిన ఒరిజినల్ ధ్రువపత్రాలను అభ్యర్థులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. భూగర్భ జలవనరుల శాఖలో 32 గెజిటెడ్, 25 నాన్‌గెజిటెడ్ కలిపి 57 పోస్టుల భర్తీకి 2022, నవంబర్ 29న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటం

- విద్యాశాఖ సంచాలకులకు పీఎంటీఏటీఎస్ నోటీసు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం దశలవారీ పోరాటం చేయాలని ప్రొగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (పీఎంటీఏటీఎస్) నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డితోపాటు మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు శ్రీనివాసాచారిని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ కలిసి నోటీసును అందజేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చేనెల మొదటి వారం నుంచి దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మోడల్ స్కూళ్లను పాఠశాల విద్య డైరెక్టరేట్లో విలీనం చేసి ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు అందించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసి మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని సూచించారు. వారి సీపీఎస్ డెత్ గ్రాట్యూటీ, కుటుంబ పెన్షన్‌ను అందించాలని తెలిపారు. పదోన్నతులను వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంటీఏటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్కెనెపల్లి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి తదితులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలి

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

నవతెలంగాణ-గోదావరిఖని



కార్మికులకు రావాల్సిన ప్రమోషన్లను బ్యాక్‌డేట్‌తో ఇప్పించాలని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి స్థాపించినప్పటి నుంచి బొగ్గు ఉత్పత్తిలో ప్రత్యక్ష పాత్రలో ఉన్న ఆనాటి కోల్ ఫిల్లర్స్ కాలక్రమేనా నేటి ఆపరేటర్స్‌గా మారి సంస్థను కాపాడుకోవడంలో ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. అలాంటి కార్మికులకు యాజమాన్యం సమయానికి గ్రేడ్ ఇవ్వక ఆర్థికంగా కడుపుపై కొట్టడం సరికాదని అన్నారు. ఆపరేటర్‌గా ట్రెనింగ్‌లో ఉన్నప్పటి నుంచే బేసిక్ మిషనరీ ఏ గ్రేడ్ నడుపుతున్న ఈపీ ఆపరేటర్స్‌ని చిన్నచూపు చూడటం వారి మనోభావాలను దెబ్బతీసినట్టేనన్నారు. సమయానికి ఇవ్వాల్సిన ప్రమోషన్లు ఇవ్వకుండా తాత్సర్యం చేసినట్లయితే రాబోయే రోజుల్లో సింగరేణి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. వెంటనే వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నకిలీ మందుల రాకెట్‌ను ఛేదించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు సరఫరా అవుతున్న నకిలీ మందులు, నార్కొటిక్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం డీసీఏ డీజీ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.6.91 లక్షల విలువైన మందులను సీజ్ చేసినట్టు తెలిపారు. ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్తంగా చేసిన ఈ దాడిలో నిందితులు గండ్ల రాములు, మునిశేఖర్ ఈ రాకెట్ ను నడిపిస్తున్నట్టు గుర్తించారు. హైదరాబాద్ బాలానగర్‌లోని శ్రీ తిరుపతి కొరియర్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద ఉన్న బాక్సులు ఉత్తర్ ప్రదేశ్‌లోని శ్రీ ఫార్మా నుంచి వచ్చినట్టు గుర్తించారు. వీటిని ఐడీపీఎల్ కాలనీలోని శివ్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌కు పంపించినట్టు తెలిపారు. గండ్ల రాములును అరెస్టు చేయగా, అతను ఆంధ్రప్రదేశ్ పొద్దుటూరుకు చెందిన మునిశేఖర్ నుంచి వాటిని స్వీకరించినట్టు తెలిపారు. తాను వాటిని కరీంనగర్ చెందిన పంపిణీదారు కుమార్, కర్నూల్‌కు చెందిన పంపిణీదారు భాస్కర్లకు అమ్మేందుకు తెప్పించుకున్నట్టు చెప్పారు. దాడుల సందర్భంగా గండ్ల రాములు, మునిశేఖర్‌లు పట్టుబడగా, సరూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

థ్యాంక్స్ గివింగ్ పేరుతో వసూళ్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం మనకు ఉద్యోగాలిచ్చింది. మనం కృతజ్ఞతలు చెప్పుకుందాం. అందుకోసం మన వంతుగా అందరం కలిసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుందాం. ఇందుకోసం ఒక్కొక్కరు రూ.2,500 ఇవ్వండి... అంటూ కొత్తగా రిక్రూట్ అయిన ల్యాబ్ టెక్నీషియన్ల నుంచి ఇద్దరు వ్యక్తులు వసూళ్లు మొదలుపెట్టారు. ఇలా 284 మంది నుంచి వసూలు చేస్తే రూ.5.5 లక్షలవుతాయనీ, వాటితో హైదరాబాద్‌లో థ్యాంక్స్ గివింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అయితే ఆ కార్యక్రమానికయ్యే ఖర్చు తక్కువగా ఉండటం, వసూళ్ల లక్ష్యం రూ.లక్షల్లో ఉండటంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు సరిపోయే కార్యక్రమం కోసం రూ.లక్షలెందుకని ప్రశ్నిస్తున్నారు. దీంతో వారు, ప్రతి పైసాకు లెక్క చూపిస్తామనీ, భవిష్యత్ అవసరాల కోసం వాటిని అందరి ఆమోదంతో వినియోగిస్తామని చెబుతున్నట్టు సమాచారం. మిగిలిన డబ్బులతో అందరి సంక్షేమం కోసం తదుపరి కార్యాచరణను రూపొందిస్తామంటూ ప్రశ్నిస్తున్న వారిని సముదాయిస్తున్నట్టు తెలుస్తున్నది.

కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య

- సీఎం సోదరుల వేధింపులే కారణమంటున్న కుటుంబీకులు

నవ తెలంగాణ- వంగూరు/నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన రాసిన సూసైడ్ నోట్ లభ్యమైంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. 40 సంవత్సరాల కిందట ఒక గుంత బావిని సొంత ఖర్చులతో పూడ్చి తన ఇంటికి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు ఆ దారి లేకుండా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇబ్బందులకు గురిచేస్తుండటంతో మనస్తాపానికి గురై సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు.

సీఎం సోదరులు చేసిన హత్యనే :కేటీఆర్

సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డిది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్యనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్‌లో చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి బ్రదర్స్ తనపై కక్ష కట్టడం వల్లే చనిపోతున్నానని సాయిరెడ్డి స్పష్టం చేసిన నేపథ్యంలో.. దీనికి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలివ్వాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టీఎంఎస్టీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, సహాధ్యక్షులు సిలువేరు స్వామి కలిసి వినతిపత్రం సమర్పించారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు అయినప్పటికీ ఏ తేదీన జీతం వస్తుందో చెప్పలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ట్రెజరీ ద్వారా 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఆర్థిక శాఖ ఆమోదం కోసం దస్త్రాన్ని పంపించామంటూ బుర్రా వెంకటేశం స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాలు, కుటుంబ పెన్షన్, ఈఎల్స్, సరెండర్ లీవులు, పదోన్నతులు తదితర విషయాలపై చర్చించామని పేర్కొన్నారు. అంతకుముందు మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు శ్రీనివాసాచారిని కలిసి వివిధ సమస్యలపై చర్చించామని తెలిపారు.

వరప్రసాద్‌రెడ్డికి తెలుగు వర్సిటీ విశిష్ట పురస్కారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏటా సాహిత్యం, లలిత కళలు, సాంస్కృతిక రంగాలకు సేవలందించిన ప్రముఖుల్లో ఒకరికి విశిష్ట పురస్కారాన్ని అందిస్తున్నది. ఈ ఏడాది తెలుగు సాంస్కృతిక రంగానికి విశేష సేవలందించిన శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కెఐ వరప్రసాద్‌రెడ్డికి విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక పురస్కారం అందించాలని ఎంపిక సంఘం నిర్ణయించింది. ఈ మేరకు వర్సిటీ ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ రెడ్డి శ్యామల శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల రెండున జరిగే తెలుగు వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి ప్రాంగణంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విశిష్ట పురస్కారాన్ని అందజేస్తామని తెలిపారు.